సంపుటి 57 సంచిక 136 మార్చి 2021

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



రచయిత్రి – శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

## విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**.....1

సెక్రెటరీ రిపోర్ట్ – **అపర్ణ సుసర్ల**..... .....2


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత – రంగారావు పెయ్యేటి .....4

శివ రాత్రి – శివలింగమూర్తి- లలిత రాంభట్ల .....11

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారితో ముఖాముఖి - కమల పరచ .....14

ధీర వీర వనిత - విజయ చావలి .....22

సమస్యా పూరణం-శివప్రసాద్ చావలి .....,.....23

సాహసవనిత- శ్రీదేవి పెయ్యేటి..... .....24

విన్నపమయ్యా శ్రీహరీ - రంగారావు పెయ్యేటి.....29

ప్రభాతకమలం - కమల పరచ.....30

జీవన యానం - జయలక్ష్మి అయ్యగారి.....32

శిధిల నగరం – 1 - జి.వి.సోమనాధ శాస్త్రి.....34

మహిమ – డి. కామేశ్వరి.....43

కైవల్యప్రాప్తి - రంగారావు పెయ్యేటి.....50

పాట నేర్చుకుందామా/పాడుకుందామా.....53

బాలవాహిని .....56

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | కో-ఆర్డినేటర్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | ప్రసాద్ రాంబొట్ల |


# సంపాదకీయం

మార్చినెల ఫాల్గుణ మాసంలో తెలుగు వాహిని పాఠకులకు సవినయ నమస్సులతో మీకు పత్రిక అందిస్తున్నాము. కొన్ని కారాణాంతరాలవల్ల జాప్యం జరిగినప్పటికి క్రమం తప్పకుండా విషయ సమాచారం, కథలు, శీర్షికలు పొందుపరచి వాహిని మాసపత్రిక వెలువరిస్తున్నాము. ఒక విషాదకరమైన వార్త మన తెలుగు వాహిని కి కథలు, రంగవల్లులు, జోక్సు, కార్టూన్స్, వంటలు ఇలా వివిధ అంశాలతో మనకు సేవలందించిన శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి హఠాత్ మరణం సాహిత్య అభిమానులను, మిత్రులను కలచివేసింది. పత్రిక వెలువడగానే ముందు వారి కథనే చదువుతాము అని కొంతమంది తెలియపరచారు. పుత్రికగా ఈ అనుకోని పరిణామం నాకు ఒక కోలుకోలేని దెబ్బైతే, వారి కథలు అభిమానించే వ్యక్తిగా నాకొక తీరని లోటు. శ్రీదేవిగారి పుత్రికనవ్వటం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. వారి సేవలకు అంజలి ఘటిస్తూ శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారి ముఖచిత్రం, వారితో ముఖాముఖి ఈ నెల అందిస్తున్నాము.

రానున్న తెలుగువారి ఉగాది వేడుకలకు సిడ్నీ తెలుగు అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గం ఏడాది కోవిడ్ విరామం తరువాత హాలులో పరిమిత సంఖ్యలో తెలుగువారితో హాలులో సంబరాలు జరుపడానికి సన్నద్ధమవుతున్నారు. వివరాలు సంచికలో చూడండి.

మనస్సులతో పెనవేసుకునే ఆత్మీయబంధం ఎంతో విలువైనది, వెల కట్టలేనిది. అటువంటి బంధానికి సమయం కేటాయించండి. ఎంత పని వత్తిడిలో ఉన్నా అప్పుడప్పుడు ఉన్నవారిని రోజులో ఒక్కసారైనా గుర్తుంచుకుని, వారితో హాయిగా మనసు విప్పి మాట్లాడండి. అది తీయని అనుభూతిని, ఆనందాన్ని ఇస్తుంది.  ప్రస్తుత తరుణంలో ఆస్ట్రేలియాలో ప్రయాణ నిబంధనల వల్ల అత్యవసర సమయాల్లో కూడా తలిదండ్రులను, బంధువులను కలుసుకోలేని దుర్భర పరిస్థితి. చుట్టూ ఉన్న నేస్తాల మంచి మాటలే కష్టాలలో ఉన్నవారిని ఆదుకునే ఆపన్న హస్తం. ప్రస్తుతాని కి బరువెక్కిన గుండెలతో తెలుగువాహిని మాసపత్రిక ను ఒక నేస్తం గా భావించి మీ విలువైన అభిప్రాయాలు తెలియచేయగలరని భావిస్తూ...

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**

**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


వైస్ ప్రెసిడెంట్: మోహన్ కుమార్ పరుసు
0419 219 526


సెక్రెటరీ: : అపర్ణ సుసర్ల
0424 558 371


ట్రెసరర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: కామేశ్వరి ఉడత
0424 937 166


కమిటీ మెంబర్: ప్రసూన కంభంమెట్టు
0405 445 662

## సబ్ కమిటీలు


తెలుగు వాణి కన్వీనర్ :
రాజా తల్లాప్రగడ
0422 953 668


తెలుగు వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు బడి కోఆర్డినేటర్
రావు పెద్దాడ 0456 226 000


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0424 558 371


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## ఆఫీసర్స్


మూర్తి పోతుకూచి-రిటర్నింగ్ ఆఫీసర్


ఆడిటర్
మధు పెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members,

Greetings to All! It appears promising that with the ever-increasing availability of COVID vaccines we have turned the corner and are on our way to stemming the spread of the covid virus. Hopefully, by Ugadi the efficacy of the vaccines has been confirmed and we indeed are on our way to normalcy… a new normal for sure, certainly for the better!

Executive Committee (EC) are working towards our flagship 2021 Ugadi Event. The event will be held at Roselea Community Hall on Sunday 18 April 2021. Due to Covid restrictions the hall capacity is limited to 200 members only. As a result, the Ugadi event will be restricted to Life Members Only. The event will be a ticketed event and tickets can be purchased online or transferred to STA bank account by contacting EC. There will be no ticket sales at the venue on the event date. Entry to the event is strictly through purchase of tickets.

Executive Committee has decided to felicitate children of Life Members who have completed HSC in 2020. Please email HSC 2020 Student details to Secretary@sydneytelugu.org by 2 April 2021. The students will be felicitated on Sunday 18 April 2021 as part of our Ugadi Vedukalu.

The EC has been working closely with sub-committees and the summary of activities are shared below:

- New Telugu Language School is now open in Ring Rose Public School. Telugu Badi has commenced Term1 on 31 Jan 2021 with face-to-face classes in Kellyville (Beaumont Primary School), Quakers Hill (Hambleton Primary School), Eastwood (Eastwood Primary School) and Strathfield South Primary School. Online classes are also available.

- Telugu Vani Sub-Committee and EC organised a picnic for all broadcasters on 21 Feb 2021 at Rhodes Park. Picnic lunch was organised by Alevelu family.

- The Public Fund Committee (PFC) on behalf of Sydney Telugu Association applied to Register as Cultural Organization (ROCO).

2021 Ugadi Vedukalu event program sheet is being finalised. Please encourage your children especially Youth ages 18 years and above to participate in the Ugadi event.

We are grateful to all our sponsors for the continued support during these pandemic times and looking forward to the same support in future.

Best Regards,
Aparna Susarla,
Secretary Sydney Telugu Association.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః**

(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)

26.

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ |

తథాపి త్వం మహాబాహో నైవం శోచితుమర్హసి || 26 ||

అథ చ = ఒకవేళ

ఏనం = ఈ యాత్మను

నిత్యజాతం = నిత్యము పుట్టునదిగ (శరీరము పుట్టునపుడెల్ల పుట్టునదిగను)

నిత్యం = ఎల్లప్పుడు

మృతంవా = మృతముగను (శరీరము నశించునపుడు నశించునదిగను)

త్వం = నీవు

మన్యసే = తలచితివేని

తథాపి = అట్లైనను

హే మహాబాహో! = గొప్ప బాహువులు గల ఓ యర్జునా!

త్వం = నీవు

ఏవం = ఏవిధముగ (నైనను)

శోచితుం = దుఃఖించుటకు

నార్హసి = తగవు.

గొప్పబాహువులు కల ఓ అర్జునా! ఒకవేళ శరీరం పుట్టినప్పుడు ఆత్మ కూడా పుడుతుందని, శరీరం నశించినప్పుడు ఆత్మ కూడా నశిస్తుందని (చార్వాకమతం) నువ్వు భావించినప్పటికీ కూడా ఈ జనన మరణాల గురించి శోకింపతగవు.

శరీరంతో పాటు ఆత్మ కూడ నశిస్తుందని నువ్వు భావిస్తున్నట్లయితే, ఇక మరొక జన్మ అన్నదే లేదు కదా? అటువంటప్పుడు ఈ జన్మలో చేసిన పాపపుణ్యాల ఫలాన్ని అనుభవించడం వుండదు కదా? మరింక పాపభీతి చెంది నువ్వు శోకించడం కూడా తగదు కదా?

'హే మహాబాహో!' అని సంబోధించడం వలన, 'ఓ అర్జునా! ఇంక నువ్వు శోకించడం మాని నీ బాహువుల మహత్వాన్ని చూపించాలి సుమా!' అని హెచ్చరిస్తున్నాడు. నీకు బాహుబలం ఒక్కటే వున్నది. ఆత్మబలం లేదు అని హెచ్చరించడానికి కూడ హే మహాబాహో అని సంబోధించాడు. ఆత్మజ్ఞానులు ఆత్మ నిత్యమైనది, చావు పుట్టుకలు లేనిది అన్న సత్యాన్ని తెలుసుకొన్న వారై వున్నారు. నీకు ఆత్మజ్ఞానము కొరవడినందున నీవు శరీరంతో పాటు ఆత్మ కూడ నశిస్తుందని భావించినప్పటికీ ఈ విషయమై శోకింపవలసిన పనిలేదు సుమా! అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు.

అథ చ = ఒకవేళ అనడం వలన, ఇది వాస్తవం కాదు సుమా, తత్త్వవాదులైన సామాన్యజనం ఇలా తప్పుగా భావిస్తారు సుమా అని చెప్పడం జరిగింది.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

27.

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ |

తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి || 27 ||

హి = ఏలనన (ఇట్లు భావించినచో)

జాతస్య = పుట్టినవానికి

మృత్యుం = మరణము

ధ్రువః = నిశ్చయము (తప్పదు)

చ = మఱియు

మృతస్య = చనిపోయిన వానికి

జన్మ = పుట్టుక

ధ్రువం = నిశ్చితము (తప్పదు)

తస్మాత్ = అందువలన

అపరిహార్యే = పరిహరించుటకు సాధ్యము కాని (తప్పించుటకు వీలు లేని)

అర్థే = విషయమున

త్వమ్ = నీవు

శోచితుమ్ = శోకించుటకు

న, అర్హసి = తగవు. (శోకింపరాదు)

ఏలనన పుట్టినవానికి మరణము తప్పదు, మరణించిన వానికి తిరిగి పుట్టుటయును తప్పదు. కనుక తప్పించుటకు వీలు లేని ఈ విషయముల గురించి నీవు శోకింపతగదు.

ఈ శ్లోకాన్ని ఆత్మతత్త్వంగా భావించి ప్రచారం చెయ్యడం జరుగుతోంది. కాని అది వాస్తవం కాదు. క్రిందటి శ్లోకాన్ని అనుసరించి ఈ శ్లోకం చెప్పడం జరిగింది. ఓ అర్జునా! నువ్వు వాస్తవాన్ని గమనించలేక ఆత్మకు కూడా జనన మరణాలు వున్నాయని భావిస్తున్నావు. ఒకవేళ అలా అనుకున్నా పుట్టిన వాడు మరణించడం, మరణించినవాడు తిరిగి పుట్టడం జరుగుతోంది కనుక ఈ విషయమై నువ్వు శోకింపతగదు అని శ్రీకృష్ణుడు అన్నాడు. నిజానికి ఆత్మ శాశ్వతమైనది, చావు పుట్టుకలు లేనిది. దేహికి

కాదు, దేహానికి నశించే స్వభావముంది అని లోగడనే శ్రీకృష్ణుడు వచించడం జరిగింది. వాసాంసి జీర్ణాని... అన్న శ్లోకంలో చిరిగిన వస్త్రాలను విడిచి మానవుడు నూతన వస్త్రాలను ఎలా ధరిస్తాడో, అదే విధంగా ఆత్మ ఒక దేహాన్ని విడచి మరొక దేహాన్ని ధరిస్తుంది అని చెప్పడం జరిగింది.

స్వకృతధర్మాధర్మముల వలన బొందబడిన శరీరేంద్రియ సంబంధము గల స్థిరమగు నాత్మకు సంయోగము, వియోగావసానము కలదగుటచే శరీరేంద్రియారంభక కర్మక్షయము వలన మృత్యువు (శరీరేంద్రియాది సంయోగ నాశము) తప్పదు. అట్లే మృత్యువునకు పూర్వదేహకృతకర్మఫలోపభోగార్థము జన్మము (శరీరేంద్రియాది సంబంధము) తప్పదు. కాన పరిహరించుటకు శక్యము కాని యీ జన్మమరణస్వరూపమగు నర్థము విషయమై యిట్టిదని తెలిసికొని కూడ నీవు దుఃఖించుటకు తగవు..

నీచే యుద్ధమునందు చంపబడక యీ భీష్మద్రోణాదులు జీవించునెడల యుద్ధము కొఱకు నీవు శోకించుట యుక్తమే. కాని వీరలీ శరీరారంభక కర్మక్షయము వలన స్వయముగనే మరణించుచుండిరి. కాన నట్టి వారల మరణము యొక్క పరిహారమునందు అసమర్థుడవగు నీకు దృష్టనిమిత్తమగు శోకము (మనస్తాపము) యుక్తము కాదని భావము.

(జీవి తాను గతజన్మలో చేసిన ధర్మాధర్మకార్యముల ఫలాన్ని అనుభవించే నిమిత్తం శరీరాన్ని ధరించడం, ఆ కర్మక్షయము కాగానే ఆ శరీరాన్ని త్యజించడం (మరణం) జరుగుతుంది. అలాగే మృత్యువుకు ముందు ఈ జన్మలో చేసిన ధర్మాధర్మ కర్మల ఫలాన్ని అనుభవించె నిమిత్తం తిరిగి మరొక దేహాన్ని ధరించడం జరుగుతుంది. నీవు భీష్మద్రోణాదులతో యుద్ధం చేయకుండా వుండిపోయినప్పటికీ, వారికి తాము గతజన్మలో చేసిన ధర్మాధర్మ కార్యముల కర్మక్షయము కాగానే ఎలాగూ ఇప్పటి దేహాలను త్యజించడం జరిగి తీరుతుంది. అందువలన నీవు యుద్ధము చెయ్యను అనడం ఉచితం కాదు.)

28.

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత |

అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా || 28 ||

భారత! = ఓ భారతా! (ఓ అర్జునా!)

భూతాని = ప్రాణులన్నియు

అవ్యక్తాదీని = (పుట్టుటకు ముందు) ప్రకటము కానివి

అవ్యక్తనిధనాని, ఏవ = మరణించిన పిదప గూడ అవ్యక్తములే.

వ్యక్తమధ్యాని = (కేవలము) జననమరణముల మధ్యకాలమున మాత్రమే ప్రకటితములు. (ఇంద్రియములకు గోచరమగును)

తత్ర = ఇట్టి స్థితియందు

కా, పరిదేవనా = శోకించుట ఎందులకు? (వ్యర్థము.)

ఓ అర్జునా! ప్రాణులన్నీ పుట్టుటకు ముందు, మరణించిన తరువాత ఇంద్రియములకు గోచరింపవు. ఈ జననమరణముల మధ్యకాలమందే అగపడతాయి. అటువంటప్పుడు వాటికోసం శోకించుట అనవసరం సుమా!

(నిజమే కదా! ప్రాణులు పుట్టకముందు ఎక్కడున్నవో, ఎక్కడి నుంచి భువికి వచ్చినవో తెలియదు. మరణించిన తరువాత ఎక్కడికి పోతాయో తెలియదు. అటువంటి ఈ ప్రాణులకోసం దుఃఖించుట తగదు.)

భారతా! అని సంబోధన వలన, 'ఓ భరతవంశోద్భవా! శాస్త్రీయమైన అర్థాలు నీవు తెలుసుకోగలిగి వుండి కూడా అశాస్త్రీయంగా ఎందుకు ఆలోచిస్తున్నావు? ఇది నీకు తగదు సుమా!' అని హెచ్చరిస్తున్నాడు.

ఒకడు ప్రశాంతంగా ఏ విధమైన వ్యాకులత లేకుండా నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడు అతడికి ఒక కల వచ్చింది. ఆ కలలో అతడికి అపారమైన బంధుగణం ఏర్పడ్డారు. వారితో కలిసి ఒక నౌకలో నదిలో ప్రయాణిస్తున్నాడు. ఉన్నట్లుండి నౌక

ప్రమాదానికి గురి అయింది. అతడు తప్ప మిగిలిన అతడి బంధుగణమంతా నదిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. అతడు వెక్కివెక్కి ఏడుస్తున్నాడు. ఇంతలో చటుక్కున అతడికి మెలకువ వచ్చింది. గమనిస్తే, అతడికి బంధువులూ లేరు, వారు మరణించడమున్నూ జరగలేదు. ఏమిటీ, కలలో వెర్రివాడిలా అంతగా దుఃఖించాను అని తలుచుకుని నవ్వుకున్నాడు. అలాగే పుట్టకముందు అతడికి వేదన లేదు. మరణించిన వెనుక అతడికి వేదన లేదు. పుట్టుక నుంచి మరణం వరకు ఉన్న మధ్యకాలంలో అతడికి కలిగిన ఇహలోక సంబంధాల నుంచి రాగద్వేషాలు, సంయోగ వియోగాలు, సుఖదుఃఖాలు కలిగినాయి. అటువంటి అశాశ్వతమైన వాటిగురించి దుఃఖించడం అవసరమా? అని శ్రీకృష్ణుడు తెలియజేస్తున్నాడు.

భగవానుడు దేనికీ చలించకుండా, తామరాకు పై నీటిబిందువు వలె నిర్వికారంగా వుండాలి అని పదే పదే బోధిస్తున్నాడు. ఎందుకంటే,

'చింతాయాశ్చ చితాయాశ్చ బిందుమాత్రం విశిష్యతే |
చితా దహతి నిర్జీవం చింతా దహతి జీవనమ్ ||

చింతకు చితకు మధ్య ఒక్క పూర్ణానుస్వారమే తేడా. కాని చిత (చితి) నిర్జీవమైన శరీరాన్ని మాత్రమే దహిస్తుంది. కాని చింత జీవనాన్ని దహించి వేస్తుంది. అందువలన అశాశ్వతమైన వాటి గురించి శోకిస్తూ విలువైన మానవజన్మను వ్యర్థం చేసుకోకూడదు.

29.

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనమ్ ఆశ్చర్యవద్వదతి తథైవ చాన్యః |
ఆశ్చర్య వచ్చైనమన్యః శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ || 29 ||

కశ్చిత్ = ఒకానొకడు

ఏనం = ఈ యాత్మను

పశ్యతి = చూచునో

(సః = వాడు)

ఆశ్చర్యవత్ = ఆశ్చర్యసదృశుడు. (అనేక వేల సాధకులలో ఒకడు మాత్రము చూచును.)

తథైవ = అట్లే

అన్యః = మఱియొకడెవడు

వదతి = చెప్పునో

సః = వాడు

ఆశ్చర్యవత్ = ఆశ్చర్య సదృశుడు. (అనేకులలో ఒకడు)

అన్యః = మఱియొకడెవడు

ఏనం = ఈ యాత్మను

శృణోతి = వినునో

సః = అట్టివాడు

ఆశ్చర్యవత్ = ఆశ్చర్యసదృశుడు (అనేకులలో ఒకడు)

శ్రుత్వాऽపి = వినినను

కశ్చిత్ = ఎవడును

ఏనం = ఈ యాత్మను

నవేద = తెలిసికొనలేడు.

వేల సాధకులలో ఏ ఒకడో మాత్రమే ఈ ఆత్మను ఆశ్చర్యకరమైన దానినిగా చూచును. మరియొక మహాత్ముడు దీని తత్త్వమును ఆశ్చర్యకరముగా వర్ణించును. వేఱొక పురుషుడు దీనిని ఆశ్చర్యకరమైన దానినిగా వినును. అట్లు విన్నవారిలో ఎవరును ఈ యాత్మను గురించి తెలిసికొనలేరు. ఆత్మసాక్షాత్కారమన్నది అత్యంత దుస్సాధ్యం.

సాధనచతుష్టయసంపత్తి బాగా కలిగిన వానికి మాత్రమే బ్రహ్మజ్ఞానం లభిస్తుంది. హృదయంలో రజస్తమో గుణాలు నశించాలి. సత్త్వగుణం మాత్రమే వుండాలి.

సాధనచతుష్టయము - 1. వివేకము. అహంకారం తొలగి, అజ్ఞానం నశించి, భ్రమలన్నీ తొలగినప్పుడు సాధకుడు వివేకవంతుడై సత్యమునకు, మిధ్యకు ఉన్న భేదమును తెలుసుకొన గలడు. వాస్తవానికి, భ్రమకు వున్న తేడాను గ్రహించగలడు. 2. వైరాగ్యము. వైరాగ్యం కలిగిన వానికే బ్రహ్మజ్ఞానం తెలుసుకునే అర్హత లభిస్తుంది. 3. షట్సంపత్తి. - 1. శమము = ఇంద్రియనిగ్రహము. 2.దమము = కర్మేంద్రియాలను, జ్ఞానేంద్రియాలను అదుపులో వుంచుకోవాలి. 3. ఉపరతి = అన్నింటి యందు సమదృష్టి కలిగి వుండాలి. 4. తితిక్ష = సుఖదుఃఖాలను సహనంతో భరించాలి. 5. శ్రద్ధ = గురువు యెడల, దైవం యెడల, తన మతము యెడల, వేదోపనిషత్తుల యెడల, తాను చేస్తున్న సాధన యెడల అమితమైన విశ్వాసము, నమ్మకము కలిగివుండాలి. 6. సమాధి = మనోనిగ్రహం కలిగివుండి యోగసమాధిలోనికి వెళ్ళగలగాలి.

4. ముముక్షత్వము = అహంకారం నశించాలి. అజ్ఞానతిమిరాలు తొలగిపోవాలి. భవబంధాల నుంచి విముక్తి పొందాలి. అప్పుడే మోక్షం లభిస్తుంది.

30.

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత |

తస్మాత్ సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి || 30 ||

హే భారత! = ఓ అర్జునా!

సర్వస్య = నిఖిలప్రాణుల యొక్క

దేహే = ఈ దేహము

(వధ్యమానే = వధింపబడుచున్నను)

అయం = ఈ

దేహీ = ఆత్మ

నిత్యం = ఎల్లప్పుడు (సర్వావస్థలయందు)

యస్మాత్ = (ఏ కారణము వలన)

అవధ్యః = వధించుటకు వీలుకాని వాడు

తస్మాత్ = ఆ కారణము వలన

సర్వాణి = నిఖిలమగు

భూతాని = జీవుల గూర్చి (భీష్మద్రోణకృపాచార్యులను గూర్చి)

త్వం = నీవు

శోచితు = దుఃఖించుటకు

నార్హసి = తగవు.

ఓ అర్జునా!  ప్రతి దేహమునందును ఉండెడి ఈ ఆత్మ వధించుటకు వీలు కానిది.  కనుక ఏ ప్రాణిని గూర్చియైనను నీవు శోకింప దగదు.

ఓ యర్జునా!  నిఖిలప్రాణుల దేహముల యందు నీ యాత్మ నిరవయవుడగుట వలనను, కనుకనే నిత్యుడగుట వలనను సర్వావస్థలయందు అవధ్యుడు.  ప్రాణులయొక్క స్థావరాది దేహములు వధ్యమానములైనను ఆత్మ వధ్యము కాదు.  అందువలన నీవు భీష్మాదుల నుద్దేశించి దుఃఖించుటకు తగవు.

(ఓ అర్జునా!  భీష్మద్రోణాదులు పొందినటువంటి స్థూలభూతములను, సూక్ష్మభూతములను గురించి కూడా నీవు శోకింపకూడదు.  ఎందువలన అంటే స్థూలదేహానికి జనన మరణాలు తప్పవు. (జాతస్య హి ధ్రు వో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ - 2-27). అందువలన నీవు దుఃఖించకూడదు.  ఇక వారు పొందిన సూక్ష్మదేహాలు, అనగా ఆత్మ నిత్యమైనది.  అవయవములు లేనిదగుటచే వధింపబడలేనిది.  అందువలన ఆత్మ గురించి కూడా నీవు శోకింపకూడదు సుమా!)

బృహదారణ్యకోపనిషత్తులో చెప్పబడిన ప్రకారం - 'స యథోర్ణనాభి స్తంతు నోచ్చచరె ద్యథాఽగ్నేః క్షుద్రా విస్ఫులింగా వ్యుచ్చర న్త్యేవ మేవాస్మాగాత్మన స్సర్వే ప్రాణా స్సర్వే లోకా స్సర్వే దేవా స్సర్వాణి భూతాని స్సర్వ ఏతదాత్మనో వ్యుచ్చరన్తి | తస్యోపనిష త్సత్స్యస్య సత్య మితి | ప్రాణా వై సత్యం తేషా మేవ సత్యమ్||'  ఈ శ్రుతికి పూర్వమునందు కల శ్రుతిచే సుషుప్త్యవస్థ యందు మనస్సు పరమాత్మ యందు లీనమగును.  అటుల లీనమైన పిమ్మట మనఃకల్పితమగు స్థూలసూక్ష్మప్రపంచము లీనమగునని చెప్పబడెను. అనంతరమున దిరుగ జాగరావస్థ యందు మనస్సు బహిర్ముఖమగును.  మనస్సు బహిర్ముఖమైన పిమ్మట ప్రాక్తన సంస్కారములతో గూడ మనఃప్రపంచము 'ధాతా యథా పూర్వమకల్పయత్ అను శ్రుత్యుక్త రీతిగ నావిర్భవించును.  ఈ విధమున సుషుప్తియందగు ప్రపంచలయ విషయమై, జాగరమందగు ప్రపంచావిర్భావ విషయమై 'స యథా' అను నీ శ్రుతి దృష్టాంతములను చెప్పుచుండెను. (దీని గురించి లోగడ వివరణ ఇవ్వడం జరిగింది.)

తాను అంటే ఈ దేహమని భావిస్తున్నంత వరకు శోకం తప్పదు.  తాను అంటే జనన మరణములు, భౌతికమైన యాతనలు లేని ఆత్మ అని భావించినట్లయితే శోకము నుంచి విముక్తుడవుతాడు.


'భారత' - 'భా' అంటే ప్రకాశము.  'రతః' అనగా ఆసక్తి కలవాడు.  'ఓ అర్జునా!  ఇట్టి ఆత్మజ్ఞానప్రకాశమునందే నీవు సదా నిరతుడవై యుండుము.  దేహాభిమానరూప తమస్సునందు మునుంగకుము.' అని భారతా అన్న సంబోధన చేత శ్రీకృష్ణుడు అర్జునుని హెచ్చరించినాడు.

ఇంతవరకు సాంఖ్యయోగానుసారము ఆత్మయొక్క నిత్యత్వమును బోధించి, ఇక నిపుడు ఏడు శ్లోకముల ద్వారా క్షత్రియధర్మము ననుసరించి యైనను నీవు దుఃఖించుట తగదని భగవానుడర్జునునకు బోధింపబోవుచున్నాడు.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

ఓం నమో భగవతే వాసుదేవాయ!





తెలుగు బడి
Telugu Association Inc Sydney
Telugu Language School, Telugu Badi
An initiative of Telugu Association Inc.
Telugu Association Inc.
JOIN
TELUGU BADI
For Enrolment forms visit
Term Starting from
Sunday 31 Jan 2021
www.sydneytelugubadi.org
Email: school@sydneytelugu.org
COVID SAFE PLAN
Telugu School Locations
Strathfield South
Kellyville
Wentworthville
Eastwood
Quakers Hill
Online Classes
TEACH YOUR CHILD TELUGU
SUNDAY CLASSES
10AM-12 PM
NSW Community Language Certified Teachers
+150 Students
+6 Locations
Locally Developed New Curricullum
• Early Stage 1
• Early Stage 2
• Level 1
• Level 2
• Level 3
• Co-Curricular Activities
Operated in Association with
• NSW Federation of Community Languages
• NSW Department of Education
• Department of Social Service
Made with PosterMyWall.com


❖❖❖❖❖



Sweet UTSAV
Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277


❖❖❖❖❖

శ్రీ మహా గణాధిపతయే నమః　　శ్రీ రామాయ నమః　　శ్రీ గురుభ్యో నమః



ఋషిపీఠం

ఆధ్వర్యంలో



## శ్రీ వేద గాయత్రి పరిషత్, సిడ్నీ నిర్వహించు

# జయ మంత్ర జప యజ్ఞం

## ఆహ్వాన పత్రిక

హిందువుల ధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న ఈ సామూహిక రామ నామ జప యజ్ఞానికి ఇదే మా ఆహ్వానం . దీనిలో ప్రపంచం లో ఉన్న అందరూ హిందువులు పాల్గొన వలసినదిగా మా ప్రార్థన

పూజ్య గురువులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ఆశీస్సులతో మన ధర్మం కోసం మన సాటి హిందువుల కోసం, మనం అందరం కలసి ప్రతిరోజు కనీసం 108 సార్లు

**"శ్రీరామ జయ రామ జయ జయ రామ"**

అనే రామ నామ మంత్రాన్ని జపం చేసి ఆ జప ఫలితాన్ని ప్లవ నామ సంవత్సర చైత్ర శుక్ల నవమి శ్రీ రామనవమి రోజున ( April 21 2021) సనాతన ధర్మ రక్షణకై శ్రీ రామచంద్రులవారికి ధారపోద్దాము .

**Web** : www.dharmayagna.org
**Registration** : www.dharmayagna.org/register
**Further enquires** : japam@srivedagayathriparishath.com
**Telegram Group** : t.me/dharmayagna

# శివ రాత్రి – శివలింగమూర్తి

- శ్రీమతి. లలిత రాంభట్ల, హైద్రాబాద్



శివరూపం అనగానే వెంటనే గుర్తొచ్చేది శివలింగం. ఇది పరమేశ్వరుడి నిష్కలరూపనికి ప్రతీక. "లిం" అంటే సృష్టి, "గం" అంటే లయం. ఈ చరాచర సృష్టి ఎక్కడి నుండి మొదలవుతుందో, తిరిగి దేనిలో కలిసి పోతుందో అదే శివలింగం. శివలింగం శివుడైతే, పీఠం పార్వతి దేవి రూపం. కనుక శివశక్తులు సమిష్టిరూపం ఈ శివలింగం, అంతేగాక ఇందులో త్రిమూర్తులు కూడా కలసి ఉన్నాయి. అఖండ విశ్వం లింగారుపం అని **"లింగమధ్యే జగత్ సర్వం"** అన్నాయి ఆగమాలు. శివుడు కానిది అంటూ సృష్టిలో ఏది లేదు ఆయన అంతటా నిండి ఉన్నాడు, అన్నీ ఆయనే, ఏమీకానివాడు ఆయనే రూపం లేనివాడు కావున ఆయనను అరుపరూపి అన్నారు. అదే జ్యోతిర్లింగ రూపమనవచ్చు. శివుని త్రిశూలం త్రిగుణాలకు సంకేతం **"త్రైగుణ్యం శూలమేతస్య పరమ నిత్య నిష్ఠతః"** అంటుంది లింగపురాణం.

సాదు స్వభావం, సత్వగుణం, అహంకారం, రజోగుణం, విధ్వంస బుద్ధి తమోగుణం. ఇవే త్రిగుణాలు, ఈ మూడింటిని నియంత్రించేది త్రిశూలధారి అయిన శివుడు. ఆయన చేతిలో ఢమరుకం శబ్దబ్రహ్మస్వరూపం, చంద్రవంక మనో నిగ్రహానికి, గంగాదేవి శాశ్వత చిహ్నాలు, శివుడు ధరించే సర్పాలు జీవాత్మలు, గజచర్మం అహంకారాన్ని త్యజించడాన్ని, భస్మం పరిశుద్ధతను సూచిస్తాయి, ఆయన పట్టుకున్న జింక చతుర్వేదాలకు, నంది సాంగత్యానికి, ధర్మానికి, మూడో నేత్రం జ్ఞానానికి సూచిక.

**శివరాత్రి అర్చనలు:**

**మొదటి ఝాము:** పరమేశ్వరున్ని పాలతో అభిషేకించి, పుష్పాలతో పూజించి పులగాన్ని నైవేద్యంగా సమర్పించాలి.

**రెండవ ఝాము:** పెరుగుతో అభిషేకించి తులసీ దళాలతో పూజించి పాయసాన్ని నివేదించాలి.

**మూడవ ఝాము:** నేతితో అభిషేకించి, మారేడు దళాలతో పూజించి నువ్వులతో వండిన పదార్థాన్ని నైవేద్యం పెట్టాలి.

**నాల్గవ ఝాము:** తేనెతో అభిషేకించి పుష్పాలతో పూజించి అన్నాన్ని నైవేద్యంగా సమర్పించాలి. లింగోద్భవ సమయంలో పూజలు చేయడంతో పాటు శివ నామస్మరణతో రాత్రంతా జాగరణ చెయ్యాలి మరుసటి రోజు తిరిగి శివ పూజలు చేసి నైవేద్యం సమర్పించి భోజనం చేసి ఉపవాసవ్రతాన్ని ముగించాలి. ఈ మహా పర్వదినాన పారవతీపరమేశ్వరులకు కళ్యాణం జరిపిస్తే శుభఫలితాలు లభిస్తాయి.

వివిధ ద్రవ్యాలతో శివలింగాబిషేకం చేసినందువల్ల కలిగే ఫలితాలు ఇవి:

చెరుకురసం – ధన ప్రాప్తి , నెయ్యి – వంశవృద్ధి, ఆరోగ్యం, తేనె – పాపవిముక్తి, తేజస్సు, చెక్కర – దీర్ఘాయువు, సంతానం బిల్వ ఫలాలు – సంపద, పంచదార – దుఃఖనాశనం, కొబ్బరి నీళ్ళు – సర్వ సంపదల వృద్ధి, భస్మ జలం – మహా పాప నాశనం

నవ రత్న జలం – ధన ధాన్య పుత్ర లాభాలు, మామిడి పళ్ళ రసం – చర్మవ్యాదుల నిర్మూలం, పసుపు నీళ్ళు – సౌభాగ్యం, నువ్వులనునె – అపమృత్యు భయం, పుశ్పోదకం – భూ లాభం, బిల్వ జలం – భోగ భాగ్యాలు,  రుద్రాక్ష ఉదకం – ఐశ్వర్యం, గరిక, వట్టి వేరు – ధన కనక వాస్తు వాహనాలు, కస్తూరి, పరిమళ ద్రవ్యాలు – చక్రవర్తిత్వం.


**ఓం నమః శ్శివాయ**

❖❖❖❖❖



# కథా రచయిత్రి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారితో ముఖాముఖి

-శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా





తొందర తొందరగా గుడిలోకి వచ్చాను.అప్పటికే అక్కడ మంటపము మీద దంపతులిద్దరూ కూర్చొని ఉన్నారు.ఆవిడ కొద్దిగా దిగులుగా అనిపించారు.ఆవిడ పక్కన కూర్చొని ఏమైందండీ అలా ఉన్నారు? అని అడిగాను.ఆవిడ ఏమీ మాట్లాడలేదు.ఇంతలో ఆయన "ఏముందమ్మా? దేశానికి స్వాతంత్ర్యం  వచ్చింది కాని స్వేచ్ఛగా బతుకుదామంటే స్వాతంత్ర్యం  లేదు.ఏది కొనాలన్నా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.పోనీ సొంతంగా ఇల్లుందని ఉందామా అనుకుంటే పన్ను! పన్ను! పన్ను! ఇంటికి పన్ను.అద్దెకిచ్చినట్లు తెలిస్తే మరికాస్త పెంచుతారు.కరెంటుకు పన్ను! కూర్చున్నా పన్నే! నిలుచున్నా పన్నే! కనీసావసరాలు కూడా తీరవు.అన్ని కష్టాలూ మధ్య తరగతి వారికే.చివరకు తినే బియ్యంలో కూడా రాళ్ళే! ఎంత ఏరినా కనపడవు.బియ్యంలో కల్తీ, పాలల్లో కల్తీ,నేతిలో కల్తీ.ఆఖరికి మందుల్లో కూడా కల్తీయే! పేపర్ నిండా దారుణాలే! బ్రతుకే కష్టమైపోతోంది అన్నీ సమస్యలే! "అని,ఇటురామ్మా అంటూ లోపలికి తీసుకెళ్ళారు.

అక్కడ శివలింగం ముందు ఓం అని పెద్దగా వ్రాసి ఉంది.దాని ముందు ఏడెనిమిదేళ్ళ పిల్లలు కూర్చొని ఓంకారనాదాన్ని పఠిస్తున్నారు."చూడమ్మా పసిపిల్లలు ఎంత చక్కగా చదువుతున్నారో! పిల్లల కు మనము ఏది నేర్పిస్తే అది నేర్చుకుంటారు.కాని మనమేమి నేర్పిస్తున్నాము ? ఈనాటి చదువులు ఎలా ఉన్నాయి? మనము చూసే టి.వి లు , సినిమా షోలు వాళ్ళను ఎటు నడిపిస్తున్నాయి అన్నారు. అవునండి అంటూ ఆవిడవైపు తిరిగాను.చక్కగా పెద్దబొట్టుతో, అంచుచీరతో ఉన్న ఆవిడ బదులు, మొహాన బొట్టులేకుండా, జుట్టు విరబోసుకొని స్టైల్ గా ఉన్న అమ్మాయి, ఓ అబ్బాయి కనిపించారు.అరే అదేమిటీ వాళ్ళిద్దరేమయ్యారు ? వీళ్ళెవరు ? ఈ మధ్య కథలు రచయతల పేర్లు లేకుండా రాసినట్లు మనుషులను కూడా మార్చేస్తున్నారా అని ఉలిక్కిపడ్డాను.వెంటనే కళ్ళు తెరిచి చూస్తే నా దిండు పక్కన "బియ్యం లో రాళ్ళు " పుస్తకము,నా కళ్ళజోడు కనిపించాయి అంతకు ముందే పెయ్యేటి శ్రీదేవి గారు వ్రాసి పంపింది చదివి పడుకున్నాను.అందుకే ఇలా కల వచ్చినట్లుంది . కలలో వారు చెప్పినట్లు, పుస్తకము గురించి శ్రీదేవిగారే ఏమంటారో విందాము . . . . .

నమస్కారమండి శ్రీదేవి గారు

మీ 'బియ్యంలో రాళ్ళు ' చదివానండి.కథలన్నీ చాలా బాగున్నాయి.ముఖ్యం గా "బియ్యం లో రాళ్ళు"కథ. అందులో ఈనాటి పరిస్థితులను చక్కగా చెప్పారు.మీరు ఏ ఒక్క విషయాన్నీ వదలకుండా కూలంకషంగా అన్నిటి గురించి వివరించారు.అవి చదివాక మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడగాలనిపించింది.



**ప్ర.ముందుగా మీ గురించి,మీ కుటుంబ నేపథ్యం గురించి చెబుతారా ?**

నా గురించి అంటే............

మాది నరసాపురం. పుట్టింది, పెరిగింది, చదువు, వివాహం, అన్నీ నరసాపురం లోనే. స్వంత మేనమామతోనే వివాహం జరిగింది. వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఆఫీసరు గా చేసి రిటైరయ్యారు. మాకు ఇద్దరు అమ్మాయిలు. పెద్ద అమ్మాయి ఆస్ట్రేలియాలో వుంటుంది. ఆమె అక్కడి తెలుగు రేడియో కేంద్రంలో సర్టిఫైడ్ అనౌన్సర్. ఒక వైపు ఉద్యోగం చేసుకుంటూనే తెలుగు భాషాభివృద్ధికై విశేషమైన కృషి చేస్తోంది. నావి చాలా కథలు టోరీ రేడియోలోను, (తెలుగువన్.కామ్), ఆస్ట్రేలియా లోని తెలుగు ఎఫ్.ఎమ్. రేడియో ఛానెల్స్ లోను, అమెరికా నుంచి, కొన్ని కథలు గాను, కొన్ని నాటికలు గాను ప్రసారమయ్యాయి. అలాగే నా కథలు, వ్యాసాలు ఆస్ట్రేలియా లోని తెలుగు మేగజీన్స్ లో కూడా ప్రచురితమయ్యాయి. ఇక్కడ అన్ని దినపత్రికలు, వారపత్రికలు, మాస పత్రికలలోనూ నా కథలు, వ్యాసాలు ప్రచురితమయ్యాయి, అవుతున్నాయి. నేను డైలాగ్స్ తో కథలు వ్రాస్తానని అందువలన నాటికలుగా ప్రసారం చేయడానికి వీలుగా వుంటాయని అంటారు. ఆస్ట్రేలియా వెళ్ళినప్పుడు, అక్కడ తెలుగువారి ఆహ్వానం మీద రేడియోలో నా కథలు కొన్ని సమర్పించాను. అలాగే అక్కడి వారు కోరిన మీదట వారు రేడియోలో సమర్పించడం కోసం వారికి కథలు రాసి ఇచ్చాను. అక్కడి రేడియోలో నేను ప్రసారం చేసిన 'ప్రశాంతి' అన్న నా కథను యథాతథంగా అక్కడ ఉంటున్న ఒక పెద్దమనిషి కాపీ చేసి, మెల్ బోర్న్ నుంచి వస్తున్న ఒక పత్రికలో ప్రచురించడం జరిగింది. మా అమ్మాయి ఆ పత్రిక వారికి నోటీసు ఇస్తే వారు దరిమిలా నాకు క్షమార్పణలు చెప్పుకోవడం జరిగింది. ఇక మా రెండవ అమ్మాయి అమెరికాలో వుంటుంది. ఆమె అక్కడ సిలికానాంధ్ర వారి మనబడి లోను, గురుకులం లోను స్వచ్ఛంద సేవలు అందిస్తూ తెలుగు భాషాభివృద్ధికి ఇతోధికమైన సేవలందిస్తున్నది.

నాకు పాటలు పాడడం, పాటలకు వరసలు కట్టడం హాబీ. నేను వ్రాసిన నాతో కోయిల అన్న పాట ఆంధ్రప్రభ లో ప్రచురితమయింది. ఆ పాటకు వరస కట్టి నేను పాడాను. మా వారు రాసిన ఎన్నో పాటలకి, బోయి భీమన్న గారి గేయాలకు, కృష్ణశాస్త్రి గారి గేయాలకు బాణీలు కట్టి పాడుతూ వుంటాను. మా వారు కూడా పాటలు రాస్తారు, వరసలు కడతారు. వారు కూడా కథలు, నాటకాలు రాశారు. వారు రాసిన పాటలు ఆకాశవాణి నుంచి కూడా ప్రసారమయ్యాయి. వారి నాటకానికి ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి నాటక పరిషత్తులో ఉత్తమ రచన బహుమతి

వచ్చింది. వారికి అనేక పరిషత్తులలో అనేక బహుమతులు వచ్చాయి. వారు నటులు, దర్శకులు, రచయిత, గాయకులు, కవి. కొన్ని టి.వి.సీరియల్సు లో కూడా నటించారు. రేడియో నాటకాలలో కూడా నటించారు.

**ప్ర.మీరేమో చక్కగా పెద్దబొట్టుతో అచ్చమైన గృహిణి, ఇంటికి ఎవరొచ్చినా ఆదరించే అన్నపూర్ణలా ఉన్నారు.మీ రచనలేమో నవీనకాలపు సమస్యలను కూడా సృజించాయి. అసలు మీకు వ్రాయాలని ఎందుకనిపించింది?**

చీరకట్టు, బొట్టు, గాజులు ఒకప్పటి మన అందమైన సంప్రదాయాలు. ఆ సంప్రదాయాల్లోంచి వచ్చిన వాళ్ళమే మనమందరం. అందుకే మనకి ఆనాటి సంస్కృతి, సంప్రదాయాలు తెలుసు. (ఈ విషయం మీద నేటి కొత్త తరహా ఫేషన్ల గురించి ఫేషన్ – ఫేషన్ అన్న కథ రాశాను.) అందుకే ఆ సంప్రదాయం లోనే వుండటానికిష్టపడతాను. ఈనాటి ఆధునిక కాలపు సమస్యలూ తెలుసు. ఒకప్పుడు రోజులు ఎంత బాగుండేవో, ఇప్పుడు సాంకేతికపరంగా ఎంత అభివృద్ధి చెందినా, ఎన్నో సమస్యలతో మనం నలిగిపోతున్నాము. ఆనాటి రోజులు, ఈనాటి రోజులు, మార్పులు, మంచి చెడ్డలు మనకు తెలుసు.

(అసలీ ప్రశ్నకి సమాధానం 'స్టిక్కర్స్ నోము' కథలో పార్వతమ్మగారి చేత చెప్పించాను కూడా.) ఈనాడు దేశంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, కల్తీవ్యాపారాలు, మోసాలు, అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, వీటికి తీవ్ర మనస్తాపం చెంది, అవే నా కథావస్తువులుగా చేసుకుని, జరుగుతున్న యదార్ధ సంఘటనల్నే కథలుగా రాసాను. 'బియ్యంలో రాళ్ళు' కథలో జరిగిన సంఘటనల్ని పెట్టాను. హైదారాబాద్ వచ్చిన కొత్తలో అమ్మాయిలు రోడ్డు మీద వెళ్తూంటే స్కూటర్ల మీద వచ్చే రౌడీ కుర్రాళ్ళు అమ్మాయిల్ని కొట్టడం, చైన్లు లాగడం చూసి తీవ్ర ఆవేదనతో 'పరదామాటున' కథ వ్రాసాను. ఇప్పుడు అమ్మాయిలపై అత్యాచారాలు చేయడం, వారిని చంపేయడం చాలా ఎక్కువగా వుంది. మన దేశంలో కఠిన శిక్షలు వెయ్యరు. ప్రభుత్వాలు పట్టించుకోవు. సమాజంలో మార్పు తేవాలని ఎవ్వరూ అనుకోరు.



**ప్ర.ఏదైనా కథ వ్రాసాక మీకెలా అనిపిస్తుంది? అంటే చెప్పదలుచుకున్నది పూర్తిగా చెప్పాను అని సంతృప్తా?లేక ఇంకా చెప్పాల్సింది అనే అసంతృప్తా?**

ఏ కథ రాసినా ప్రతి చిన్న వాక్యం రాసేటప్పుడు చాలా శ్రద్ధ తీసుకుంటాను. ఓపెనింగ్ నుంచి ఎండింగ్ వరకు, కథ మధ్య భాగంతో సహా చాలా అద్భుతంగా వుండాలని, పెర్ ఫెక్ట్ గా వుండాలని అనుకుని కొన్ని కొన్ని నా స్వంతమైన కొత్తరకం సంభాషణలు చేర్చి కథ రాస్తాను. నేను చెప్పదల్చుకునే విషయాన్ని కథల ద్వారా పాఠకుల మనసులలోకి సరైన మార్గంలో వెళ్ళేలా, వారికి సరిగ్గా అర్థమయ్యేలా కథ రాయాలని ప్రయత్నిస్తాను. కథ రాయడంలో అసంతృప్తి ఏమాత్రం లేదు.

**ప్ర.ఇప్పటి వరకు మీరు వ్రాసినదానిలో మీకేది నచ్చింది? ఎందుకు?**

ఇప్పటివరకు రాసిన కథలన్నీ నాకు చాలా చాలా నచ్చినవే. 'బియ్యంలో రాళ్ళు' ఇష్టమైన కథ. అందులో రాధ పాత్రంటే చాలా ఇష్టం. 'ఎటు పోతోంది దేశం?' కూడా. వాటిలోవన్నీ చాలామట్టుకు జరిగిన సంఘటనలే. చాలా బాగా రాసాను కూడా.

ప్ర.మీరు చాలా ఇష్టంగా,కష్టపడి రాసింది పూర్తయ్యాక అసంతృప్తిని మిగిల్చింది ఏదైనా ఉందా?

అన్నీ ఇష్టపడి రాసిన కథలే. చాలా కష్టపడి రాసిన కథ 'సునామీ'. సింగపూర్ నించి ఒక కుటుంబం చెన్నై వచ్చి సునామీలో కొట్టుకుపోయారన్న వార్త పేపర్లో చదివి ఆ కథ రాసాను. ట్రాజెడీ కాకుండా ఆ కథ సుఖాంతం చెయ్యడానికి చాలా ప్రయత్నం చేసి రాసాను. 'బాస్' అనే సినిమా సునామీ మీద తీసారు. ఆ సినిమా ముగింపు బాగా లేదనిపించింది. నాకు ఏ కథా అసంతృప్తి మిగల్చలేదు. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కందిపప్పు ధర అమాంతం వందరూపాయలకు పెరిగింది. అప్పుడు కందిపప్పు అన్న కథ రాసాను.

ఒక సారి ఆస్ట్రేలియా వెళ్ళినప్పుడు, ఇంటర్నెట్ లో మా టి.వి.లో పాడాలని వుంది కార్యక్రమం చూశాను. అప్పటికి అక్కడ టి.వి.ల్లో తెలుగు ప్రోగ్రాంలు రావటల్లేదు. ఆఖరున బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పిన మాటలు విని 'ఎవరేమనుకుంటారో' అన్న కథ రాసాను. నటనాలయం అన్న కథకు ప్రేరణ మహేష్ బాబు నమ్రతను వివాహమాడడం. సినిమా హీరో, హీరోయిన్ల తెర వెనక జీవితాలు, షూటింగులు అన్నీ ప్రస్తుతిస్తూ ఆ కథ రాసాను. పిన్నీసు అన్న కథ చదివి ఎంతోమంది వారు కూడా వారి ఇళ్ళల్లో పెళ్ళిళ్ళలో పిన్నీసులు పళ్ళెంలో పెట్టి అందరికీ అందుబాటులో ఉంచుతామంటూ ఉత్తరాలు రాసారు. స్టిక్కర్స్ నోము చదివి ఒకావిడ అన్నారు, 'మీరు చెప్పినవి నిజంగా జరుగుతున్నాయి. కాశ్మీరులో వైష్ణవీదేవి ఆలయంలో నిజంగా స్టిక్కర్స్ తోనే అమ్మవారికి పూజ చేస్తారు.' అన్నారు.

గంగాజలం అన్న కథలో మనిషికి మతం కన్న మానవత్వం ముఖ్యం అన్న సందేశాన్నిస్తూ రాసాను. రాజకీయనాయకులు ఎన్నికల ప్రచారాలకు సినిమావాళ్ళను వాడుకోవడం గురించి పిలిచితే పలుకుతావట అన్న కథ రాశాను. ఇందిరాగాంధీ గారు చనిపోవడానికి ముందురోజు ఆవిడ ఒరిస్సా రాష్ట్రం వెళ్ళారు. అక్కడున్న జనం మీదకు పూలదండలు విసిరారు. అది టి.వి.లో చూశాను. చాలా సంవత్సరాల తర్వాత ఆ సంఘటన మీద తీవ్రంగా ఆలోచించి ఆవిడ విసిరిన పూలదండ మీద కథ రాయాలనిపించి, 'ఇందిరమ్మ' అన్న కథ రాశాను.ఇలా నా కథలన్నీ సమాజంలో నిజంగా జరిగిన, జరుగుతున్న సంఘటనలను ఆధారంగా తీసుకుని రాసినవే. దేవుడున్నాడా, లేడా అన్న అంశం మీద 'దేవుడు' అన్న వ్యాసం ఈనాడు దినపత్రిక అంతర్యామి శీర్షికలో వచ్చింది. ఒకసారి ఆకాశం నించి ఉల్కలు రాలతాయి అని శాస్త్రజ్ఞులు చెప్పగా అందరూ మేడలమీదకి వెళ్ళి రాత్రంతా జాగారం వుండి చూసారు. కానీ ఉల్కలు పడలేదు. అది ఆధారంగా తీసుకుని కృష్ణసాక్షాత్కారం అన్న కథ రాసాను.

**ప్ర.మీరు కథలేనా, నవలలు ఏమీ రాయలేదా?**

నేను కథలే రాస్తున్నాను. సామాజిక సమస్యల్ని కథావస్తువులుగా చేసుకుని కథలు రాయడం, పరిష్కారం కూడా చూపడం ఒక్క కథల ద్వారానే సాధ్యం. అందుకే కథలు రాయడం ఒక సామాజిక బాధ్యత, సమాజసేవ కింద భావిస్తాను. కొంతమంది నవలలు రాయమన్నారు కాని …….. నవల ప్రారంభించి ముగించేదాకా చాలా సమయం పడుతుంది. సమయం, ఆరోగ్యం, మానసిక శాంతి, అన్నీ బాగుండాలి. జీవితం చాలా చిన్నది.






**ప్ర.మీ అమ్మగారు, బామ్మగారు కూడా రచనలు చేసారన్నారు, చాలా గొప్ప విషయము.మీ రచనల మీద వారి ప్రభావము ఉందంటారా?**


శ్రీమతి ఆత్రేయపురపు లక్ష్మీసుందరీశ్వరి జ్ఞానప్రసూనాంబ (తల్లి గారు)


శ్రీమతి పెయ్యేటి లక్ష్మీ కాంతమ్మ గారు

అవును. మా అమ్మగారు చాలా ఆధ్యాత్మిక కీర్తనలు రాసారు. ఆవిడ మంచి వేదాంతి. వేదాంతపరమైన ఉపన్యాసాలు చాలా బాగా చెప్పేవారు. ఆవిడ బామ్మగారు, అంటే మావారి బామ్మగారు కూడా, తాళపత్రాల మీద అంతరార్థ రామాయణం, అంతరార్థ గజేంద్రమోక్షం రాసారు. అవన్నీ మా అమ్మగారు చాలా కష్టపడి పుస్తకాలుగా ప్రింటు వేయించారు. వాటికి ముఖచిత్రాలు శ్రీ బాపు గారే వేసారు.






ఇకపోతే వారి పద్ధతులు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక ఆలోచనలు, కొన్ని వుంటే వుండచ్చు గాని, కథల్లో మాత్రం వారి రచనల ప్రభావం ఏమాత్రం లేదు. ఎవరికన్యాయం జరిగినా, స్త్రీలపై ఎన్నో దారుణాలు జరుగుతూంటే సహించలేని మనస్తత్వం నాది. ప్రతిదీ న్యాయబద్ధంగా వుండాలనుకుంటాను. అందుకే సామాజిక సమస్యలే నా కథావస్తువులు. అదేగాక పిన్నీసు, ట్యూబ్ లైట్, అష్టలక్ష్మి కుబేర యంత్రం, బూజులకర్ర, నీమొహం, జాంపండూ!, వక్కపలుకు, ఇలా ఎన్నో కామెడీ కథలు కూడా రాసాను.

**ప్ర.మీరు కథలల్లో సమస్యల గురించి చెప్పారు కాని ఎక్కడా చిన్న పరిష్కారము చెప్పలేదే**

రుద్రాక్ష, నా చేతివంట – అందమైన చిట్కాలు, నటనాలయం, ఇలా కొన్ని కొన్ని కథల్లో పరిష్కారాలు వున్నాయే? చాలామంది అన్నారు కూడా, మీ కథల్లో పరిష్కార మార్గాలుంటాయని. కొన్ని పరిష్కారాలు చెప్పటం అంటే, ఈ సమాజం అందరి బాధ్యత. ప్రపంచదేశాలన్నింటిలో మన భారతదేశం చాలా గొప్ప ఆధ్యాత్మికత ఉన్న దేశం. యాగభూమి, యోగభూమి.

ఖండ ఖండాంతరాలలో ఖ్యాతి గొన్న భరతఖండమిది
జగజగాల చరితపుటలలో పసిడివన్నెనొంది యున్నది
ఈ ధరణి పుణ్యచారిణి, గీతార్ధ సారా బోధిని
ఇచ్చోట జన్మనొందుట ఇది యెంతో పుణ్యఫలమట ||

తల్లిదండ్రులకు, గురువులకు, దైవానికి నమస్కారం చేస్తాం. అతిథులను, అభ్యాగతులను ఆదరిస్తాం. ఎన్నో యాగాలు, యజ్ఞాలు, పూజలు, దానధర్మాలు, ఎన్నో పుణ్యకార్యాలు చేసే భారతదేశం మనది. ప్రపంచదేశాలకి నుదుట సింధూరం వంటిది మన దేశం. ఈ భారతదేశంలో జన్మించడం పూర్వజన్మ పుణ్యఫలం. స్త్రీలను దేవతలుగా పూజించే ఈ దేశం ఈనాడు అవినీతిమయం, అక్రమాలనిలయంగా మారుతుంటే ఎవ్వరూ ఏమీ చెయ్యలేకపోతున్నారు.

ఈ దేశంలో ఎన్నో అరాచకాలు తగ్గాలంటే ముగ్గురి చేతుల్లో వుంది. ప్రభుత్వయంత్రాంగం, పోలీసు యంత్రాంగం, టి.వి.లు, సినిమాలు. నేరస్తులకి కఠిన శిక్షలు వెయ్యాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రభుత్వం చెప్పు చేతల్లోనే పోలీసు యంత్రాంగమూ వుంటుంది. అందుకని పోలీసు యంత్రాంగం కూడా దేశంలో అన్యాయాలు, అక్రమాలు, అత్యాచారాలు జరగకుండా చూడాలి. ఇక టి.వి.లు, సినిమాల నుంచే మంచి చెడులు నేర్చుకునేది. ఫేషన్ పేరుతో అసభ్య వస్త్రధారణ చేసేది సినిమాల్లో నటీమణులు, టి.వి.ల్లో యాంకర్లు. వాళ్ళు డబ్బుకోసం నటించినా, ఎలాంటి వస్త్రధారణ చేసినా, ఆ ప్రభావం కాలేజి

అమ్మాయిల మీద, ఇంకా ఎందరో స్త్రీల మీద పడుతోంది. వాళ్ళు మారాలి. అప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. కథలలో పరిష్కారం అన్నారే, అదీ వీళ్ళవల్లే సాధ్యపడుతుందని చెప్పటానికే ఇదంతా చెప్పా. అది మన చేతుల్లో, రాతల్లో లేదు.

**ప్ర."మీరు పాడతా తీయగా " టి.వి ప్రోగ్రాం గురించి రెండుమూడు చోట్ల చెప్పారు. పైగా ఇంతకు ముందు ప్రశ్న,జవాబు లో "ఈ దేశంలో ఎన్నో అరాచకాలు తగ్గాలంటే ముగ్గురి చేతుల్లో వుంది. ప్రభుత్వయంత్రాంగం, పోలీసు యంత్రాంగం, టి.వి.లు, సినిమాలు" అన్నారు,అంటే , అవి ఎలా ఉంటే బాగుంటుంది అనుకుంటున్నారు?**

పాడుతా తీయగా అని వదిలేసారు అంటే .....

అందరికీ తెలిసున్నదే. ఇప్పుడొచ్చే సీరియల్సు గాని, జబర్దస్త్ ప్రోగ్రాంలు గాని హాస్యం పేరుతో అపహాస్యం చేస్తున్నారు. హాస్యమంటే వల్గర్ డైలాగులా? టి.వి. బాత్ రూమ్ గాను, బెడ్ రూమ్ గాను ఉపయోగించేస్తున్నారు. ఎన్నో లక్షలు పోసి కొనుక్కున్న టి.వి.లో హాల్లో అందరూ సరదాగా కూచుని మనకిష్టం లేని సీరియల్సు, వెకిలి నవ్వుల ప్రోగ్రాంలు చూడటానికా? సీరియల్స్ లో స్త్రీలు పట్టుచీరలు కట్టి, ఇన్ని నగలు దిగేసుకుని రాక్షసంగా నటిస్తున్నారు. హింసాత్మక సీరియల్సు చూసి సమాజంలోనూ ఆదేమాదిరిగా తయారై ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నటించిన వాళ్ళు బాగానే వుంటారు. డబ్బులు బాగా సంపాదిస్తున్నారు. దానివల్ల సమాజం మీద చెడు ప్రభావం పడుతోంది. ఏమన్నా అంటే, టి.వి. కట్టేసుకోండి, చూడకండి అంటారు. లేక, మీరు చూస్తున్నారు, అందుకే మేము తీస్తున్నాము అంటారు. ఇప్పుడు చిన్నపిల్లల చేత కూడా పెద్దతరహా పాత్రలిచ్చి నటింపచేస్తున్నారు. ఇది ఆ చిన్నారులకంత అవసరమా? ఇలా వుంటే ముందర ముందర దేశం ఇంకా అధ్వాన్నస్థితికి చేరుతుంది కదా? వ్యాపార ప్రకటనల వల్ల టి.వి.లకి బోలెడు డబ్బులొస్తాయి. దీన్ని అరికట్టే ప్రయత్నాలు మధ్యతరగతి వాళ్ళు చేద్దామన్నా ఎవరి చేతుల్లోను లేదు. డబ్బులొస్తూంటే ఎన్ని అడ్డదారులైనా సరే తొక్కుతారు. సమాజ బాగోగులు ఎవరికీ పట్టవు.


గంజాయి వనంలో తులసి మొక్కలా ఒక్క పాడుతా తీయగా ప్రోగ్రాం మాత్రం బాగుంటుంది. భక్తి, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్స్ లో స్తోత్రాలు, ధర్మసందేహాలు, చాగంటి, సామవేదం వార్ల ప్రవచనాలు వస్తున్నాయి. కాని వాళ్ళ ప్రవచనాలైనా మనవంటి వాళ్ళు మాత్రమే వింటాం. అన్నివర్గాల వాళ్ళూ చూడరు. అందుకని వాళ్ళు చెప్పే మంచిమాటలు ఎంతమందికి చేరతాయి? ఎంతమంది మారతారు? అందుకే టి.వి.లో అన్ని ఛానెల్స్ మంచి కార్యక్రమాలను మాత్రమే ప్రసారం చెయ్యాలి. హింసను ప్రేరేపించే సీరియల్సు, సినిమాలు ప్రసారం చేయకూడదు. యాంకర్లు అసభ్య వస్త్రధారణ చేస్తున్నారు. వాటిని అరికట్టాలి. అన్నీ ఛానెల్స్ లో మంచి లలితగీతాలు, కర్ణాటక సంగీతం ప్రసారం చెయ్యాలి.

మీకు ధన్యవాదాలు మాల గారు. నమస్కారం.

శ్రీదేవిగారు చాలా ఓపికగా సమాధానాలు ఇచ్చారు.మీ కథల గురించి వివరించారు. కథలు వ్రాయటము అంటే టైం పాస్ కోసము కాదు, దానికో అర్థం ఉండాలి అన్నారు.అది రచయితల బాధ్యత అని చెప్పారు.నిజమేనండి.మీరు అంత నిబద్ధతతో రాసారు కాబట్టే మీకథలు చదివి వదిలేయక ఆలోచించేట్లుగా ఉన్నాయి.మీరు మరిన్ని మంచి మంచి కథలు,సమాజానికి ఉపయోగపడేట్లుగా వ్రాయాలి అని కోరుకుంటున్నాను.మాకోసం మీ సమయాన్నీ వెచ్చించినందుకు ధన్యవాదాలండి.

శ్రీదేవిగారి ఇంటర్వ్యూ చదివాక వెంటనే "బియ్యం లో రాళ్ళు"చదవాలనిపిస్తోంది కదూ. ఇంకెందుకు ఆలస్యం కొనేసి చదివేయండి.అన్ని పుస్తకాల షాప్ లల్లోనూ, kingie.com online లోను దొరుకుతుంది .చదివి మీ అభిప్రాయం సమీక్ష ద్వారా తెలుపటం మర్చిపోవద్దు.



Biyyamlo Raallu

Short Stories

by Peyyeti Sridevi

స్వీయ పరిచయం

మా నాన్నగారి పేరు శ్రీ అత్రేయపురపు కపిలమల్లేశ్వరస్వామి గారు. (S.B.I.) మా అమ్మగారు శ్రీమతి లక్ష్మీసుందరీశ్వరీ జ్ఞానప్రసూనాంబ గారు. ఆవిడ మంచి వేదాంతి. ఆధ్యాత్మిక కీర్తనలు చాలా వ్రాసారు. ఆవిడ బామ్మగారు తాళపత్రాల మీద అంతరార్థ రామాయణము, అంతరార్థ గజేంద్ర మోక్షము వ్రాసారు.


పుట్టిన ఊరు: నరసాపురం, పశ్చిమగోదావరి జిల్లా. విద్యాభ్యాసం, వివాహం: నరసాపురం.

భర్త: శ్రీ పెయ్యేటి రంగారావు గారు (S.B.I.).

నా కథలు వివిధ పత్రికలలోను, ఆస్ట్రేలియా లోని సిడ్నీ నుంచి ప్రచురింపబడే తెలుగువారి పత్రిక 'వాహిని' లోను ప్రచురింప బడ్డాయి. సిడ్నీ, బ్రిస్బేన్ నగరాలనుంచి వెలువడే తెలుగు రేడియో కార్యక్రమాలలో కూడా నా కథలు ప్రసారమయ్యాయి. సి.పి.బ్రౌన్ అకాడమీవారు, స్వాతి వారపత్రిక వారు సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలో నా కథ 'ప్రాచీనహోదా'కు బహుమతి వచ్చింది.

ఇంతవరకు నేను వ్రాసిన కథలు డెబ్బయి దాకా వున్నాయి. ఇదే నా మొదటి కథల సంపుటి.

- పెయ్యేటి శ్రీదేవి



...వాద కథల సంపుటి

చాలా మందికి సాహిత్య గౌరవం మీద ఆశ.

కానీ, కొందరికే గుర్తింపు వస్తుంది. భగవంతుడు కొందరికి కమ్మని గొంతు ఇస్తాడు. వాళ్ళు ఏది పాడినా వినాలనిపిస్తుంది. కొందరికి సంగీతంలో శాస్త్ర పాండిత్యం ఉంటుంది. అందులో శాస్త్రీయత ఉంటుంది. కమ్మదనం ఉండదు. శాస్త్రప్రేమికులు కదలకుండా కూర్చుని వింటారు. సామాన్య శ్రోతలు కనిపించరు.

సాహిత్యమూ అంతే! పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథలు వస్తూనే ఉన్నాయి. అన్నీ చదివించవు. చదివినవన్నీ గుర్తుండవు. ఇవి రెండూ కలిసినప్పుడు అది మంచి కథ అవుతుంది. బంగారంతో నగలు చేయవచ్చు. చేయగల వారి నైపుణ్యాన్ని బట్టి వాటికి విలువ, ఆకర్షణ ఉంటాయి.

కథలో ఇతివృత్తం బంగారం అనుకుంటే, కథాశిల్ప నైపుణ్యంతో గొప్ప కథలు తయారవుతాయి.

పెయ్యేటి శ్రీదేవిగారు కథాశిల్పం అవగాహన చేసుకుని, మంచి రచనలు చేస్తున్న రచయిత్రి. కుటుంబంలో సాహిత్య నేపథ్యం ఆమెకు ప్రేరణ. జీవితం పట్ల పరిశీలన, అవగాహన, నిజాయితీగల వ్యక్తీకరణ ఈ కథా సంపుటిలోని ముప్పైఅయిదు కథల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

రచయిత్రి పాఠకుల్ని ఆత్మీయంగా తన వెంట జీవిత పరిచ్ఛేదాలలోకి తీసుకు వెళ్ళటం, తను చూసింది, తను చెప్పాలనుకున్నదీ స్పష్టంగా చెప్పటం– ఆకట్టుకునే అంశాలు.

'బియ్యంలో రాళ్ళు' ఒకే సంకేతార్థ శీర్షిక. అదేమిటో చదివి తెలుసుకోండి మరి.

–కాటూరు రవీంద్రత్రివిక్రమ్

బియ్యంలో రాళ్ళు(కథలు) రచన: పెయ్యేటి శ్రీదేవి, వెల: 180/–, ప్రతులకు: పెయ్యేటి శ్రీదేవి, బి–44, డి.కె.ఎన్‌క్లేవ్, మియాపూర్, హైదరాబాద్–500 049. ఫోన్: 040–2304 2400 మరియు అన్ని ప్రముఖ పుస్తక విక్రయకేంద్రాలలో.

డిసెంబర్ 2013

గతంలో జూన్ 16, 2016 వ సంవత్సరంలో 'విహంగ' అంతర్జాల మాసపత్రికలో ఈ ఇంటర్వ్యూ ప్రచురితమైనది. వివరాలు అందించిన రచయిత్రి శ్రీమతి కమల పరచ గారికి తెలుగు వాహిని కృతజ్ఞతలు తెలుపుతోంది.

❖❖❖❖❖

# ధీర వీర వనిత

శ్రీమతి విజయ చావలి-సిడ్నీ

ఆ. స్ఫూర్తి పొందు జగతి సుదతులందిన కీర్తి
విభవమందు రీతి వినగ నెంచి
సకల కళల నేర్పు సామరస్యపటిమ
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. ఎవరు నేర్పెనమ్మ యింతి కింతటి శ్రద్ధ
సర్వ వేళలందు సకల విధుల
చక్కబెట్టగలదు చాకచక్యము తోడ
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. స్ఫూర్తి కలుగు చరిత సుదతి జీవనములు
పుట్టినింట తిరిగి పుడమి వోర్పు
నట్టినింట మెలగి నలుగురి మెప్పును
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. చదువు సంధ్యలందు చాకచక్యము చూప
పనికి పంపె తల్లిపదుగురింట
విద్య మీద కాంక్ష విడువంగ వలదుగ
వెరపు లేక దారి వెతుకు వనిత

ఆ. చదువు లోన రాణి చాకచక్యము చూప
ఓర్వలేక చేయు ఒకని గేలి
మనసు బాధ వీడి మార్గమ్ము చూడుమా
వెరపు లేక దారి వెతుకు వనిత

ఆ. దీపమై నిలుచుగ దిక్కు తోచని వేళ
దివ్య వెలుగు లీను దీప్త కాంతి
బాధ్యతగ నిలుచును బాలికలింటినన్
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. ఆడపిల్ల తెలుపు అనుబంధ మమతలు
చెల్లిగాను చూపు చెలిమి ఘనత
అక్క నిలిచి కట్టు నాత్మీయ వారధి
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. ఆడ పిల్ల యంటు ఆదరింప బడక
బాల బేల యనుచు భయము పడక
బితుకుమంటు బతుకు బీడు కానీయక
వెరపు లేక దారి వెతుకు వనిత

ఆ. వెకిలి చేష్ట వెంటవేధించు మగవారి
ముట్టుకుంటు చేరు ముద్దుగుమ్మ
చిన్న నాడె తెలియ చెడు వర్తనమ్మును
వెరపు లేక దారి వెతుకు వనిత

ఆ. నల్ల పిల్ల యంటు నలుగురు నవ్వినా
మదిన బాధ మాన్ప మార్గమునకు
ఆత్మ శక్తి దాని యధిగమించే నేర్పు
వెరపు లేక దారి వెతుకు వనిత

❖❖❖❖❖

# సమస్యా పూరణము – నేను పూరించిన కొన్ని సమస్యలు

-శ్రీ శివప్రసాద్ చావలి, సిడ్నీ

***సమస్య: నరునకు వానరునకు చరణంబులు రెండే***

తె**ర**పై రామాయణమున
న**రు**నకు వానరునకు చరణంబులు రెండే
అ**ర**యగ నిజముగ రెండే
న**రు**నకు; వానరునకు నిల నాలుగు కాళ్ళే

***సమస్య: రణములె కద పండితులకు రమ్యక్రీడల్***

గ**ణ**నీయంబగు పృచ్ఛక
గ**ణ**మును గాంచగ తొణకని గంభీరతతో
గ**ణ**నీయ సమస్యాపూ
ర**ణ**ములె కద పండితులకు రమ్యక్రీడల్

***సమస్య: పరమాత్మని సేవచేయ పాపమె కలుగున్***

అ**ర**యగ తలపుల పలుకుల
వె**ర**వని పనుల దిగజారి వెరసి మనోవా
క్క**ర**ణ శుచి హీనతన్ య
ప్ప**ర**మాత్మని సేవచేయ పాపమె కలుగున్

***సమస్య: చలికాలమున వడదెబ్బ చప్పున తగిలెన్***

వ**లి**గొండవాసి మెల్బోర్న్
వ**ల**సేగిన మనువడు నుడువ పితామహియున్
క**ల**వరపడె నెత్తెరగున
చ**లి**కాలమున వడదెబ్బ చప్పున తగిలెన్

*( పై పూరణలు శనివా రాలు వరుసగా ది. 21.7.2018, 17.11.2018, 20.07.2019 మరియు 9.11.2019 లలో ఉదయం 7.30 గం. లకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర సమర్పిత సమస్యాపూరణ కార్యక్రమములో ప్రసారిత మైనవి)*


Adyar Ananda Bhavan
SWEETS & SNACKS
A2B
VEG. RESTAURANT
SYDNEY
Adyar Ananda Bhavan
Vegetarian Restaurant
Multi Cusine
OUR DELICIOUS FOOD AT YOUR CITY
Adyar Ananda Bhavan brings you exciting vegetarian food, making us a perfect place for dining with family or just a quick bite on the go. Food at our pure vegetarian restaurant is made using the fresh ingredients ensuring that we serve the healthiest food. For serving superior quality food at fair prices, Adyar Ananda Bhavan is reckoned among the best veg restaurants in Chennai and all over India and abroad.
Call Us At
(+02) 9633 2767
ORDER NOW
116 Wigram St
Harris Park
www.a2bsydney.com.au

❖❖❖❖❖


AMARAVATHI
DINE IN • RESTAURANT
Opening Hours
Mon-Sun: 11:00 am – 10:30 pm
Contact Details
AMARAVATHI Harris Park
42 Marion Street, Harris Park NSW 2150
02 8606 2279
AMARAVATHI Wentworthville
Shop 3 / 1-5 Dunmore Street, Wentworthville NSW 2145
02 8606 3333

# సాహసవనిత

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

విమల భోజనం చేసి వంటిల్లు సర్ది టి.వి. ఆన్ చేసింది. రిమోట్ తో ఛానెల్సన్నీ తిరుగుతోంది. ఒకచోట ఏదో సీరియల్..........ఒక స్వాములారు కళ్ళు మూసుకుని అర్థం కాని భాషలో ఏదో అరుస్తున్నాడు. అందరూ ఆయన కాళ్ళకి భక్తిగా పాదాభివందనాలు చేస్తున్నారు. ఆ స్వామి మొహం చాలా భయంకరంగా వుంది. ఏ కోణంలోంచి చూసినా మొహంలో దైవసంబంధమైన పవిత్రత కనిపించటల్లేదు. తరవాత సీన్ లో ఇంటికోడల్ని అత్త, ఆడపడుచు క్రూరంగా చూస్తూ పైకి నవ్వు పులుముకుని విషం కలిపిన పాలు తెచ్చి తాగమ్మా, తాగంటారు. మరో సీరియల్ లో.......ఒకమ్మాయి మంచం మీద పడుకునుంటే ఒకడు మొహం మీద దిండు పెట్టి ఊపిరాడకుండా గట్టిగా నొక్కి చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. మరో ఛానెల్లో ఏదో సినిమా వస్తోంది. దొంగలు ఒకింటో జొరబడి మొగుడు పెళ్ళాల్ని చంపేసి నగలు, డబ్బు దోచుకుపోయారు. టి.వి.సీరియల్సు, సినిమాలు చూసి మనుషుల్లో మంచితనం నశించిపోయి అందరూ విలన్లుగా తయారవుతున్నారు. దొంగతనాలు చేస్తున్నారు. సమాజ బాధ్యత ఎవరికీ పట్టదెందుకో అనుకుంటూ టి.వి.కట్టేసి నిద్రకుపక్రమించింది విమల. భర్త శేఖరం ఆఫీస్ పనిమీద ఊరెళ్ళాడు. కూతురు, కొడుకు వివాహాలై ఇతరదేశాల్లో వుంటున్నారు. ఒంటరిగా వుండడం బాధాకరమే ఐనా ఒక్కోసారి తప్పదు. మాగన్నుగా నిద్ర పడుతుండగా గేటు తలుపు దబదబ చప్పుడవుతోంది. భయమేసింది విమలకి. భర్త అప్పుడే రాడు. ఎవరు ఇంత రాత్రివేళ తలుపు కొడుతుంట? పోనీ కాలింగ్ బెల్ నొక్కచ్చు కదా? అన్నట్టు రాత్రి బెల్ స్విచ్ ఆఫ్ చేసింది. గేటు చప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. విమలకి భయం పెరుగుతోంది ఏ దొంగలోనని. దేనికీ భయపడదు గాని దొంగాడంటే చచ్చేంత భయం. కష్టపడి కొనుక్కున్న వెండి బంగారాలు దోచేసి, పొడిచి చంపేస్తాడేమోనని. హనుమంతుడ్ని ధ్యానం చేస్తూ వంటగదిలోకి వెళ్ళింది. డబ్బాలో పెసలు తెచ్చి గుమ్మరించింది. దొంగాడొస్తే, ఆ పెసల మీద కాలెయ్యగానే ఢమ్మున జారిపడతాడు. వాడి బొంద, ఇంక వాడేం దొంగతనం చేస్తాడు? దెబ్బకి పలాయనం చిత్తగిస్తాడు. బీరువా తలుపులు తీసి, బట్టలన్నీ చిందరవందరగా పడేసింది. చేతికున్న బంగారుగాజులు తీసేసి రోల్డుగోల్డు గాజులు వేసుకుంది. గేటు చప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. మనసుకి ధైర్యం చెప్పుకుని, సాహసం చేసి, బైట లైటు వేసి, మెల్లగా చప్పుడు చెయ్యకుండా కిటికీ తలుపు తెరిచి చూసింది. ఓ మానవాకారం కనిపించింది.

' నమస్తే అమ్మా! నేను వాచ్ మెన్ రాఘువయ్యని. వినాయకచవితి చందాకోసం వచ్చాను. కాలనీ ప్రెసిడెంటుగారు పంపారు.'

అమ్మయ్య! కాస్త దడ తగ్గింది. వీడి దుంప తెగ! ఎంత గాబరా పెట్టేసాడు?

' సారూళ్ళో లేరు రాఘువయ్యా. వచ్చాక ఇస్తారు.'

' అలాగే అమ్మా. సారొచ్చాకనే ఇవ్వండి. జాగర్తమ్మ. తలుపేసుకోండి. అసలే రోజులు బాగా లేవు.' అంటూ ఇంకా భయపెట్టి వెళ్ళాడు.

ఎంత భయపడింది అనవసరంగా? ఏ దొంగవెధవలో అయియుంటారనుకుంది. అనవసరంగా ఇల్లంతా చిందర వందర చేసింది. ఇప్పుడదంతా సర్దాలంటే అదో పెద్ద పని. పొద్దున్నే చేయొచ్చులే అనుకుని, ఫ్రిజ్ లో మంచినీళ్ళు తాగి, హనుమంతుడి దండకం చదువుకుంటూ మళ్ళీ నిద్రకుపక్రమించింది. నిద్ర బాగా పట్టేసింది.

మళ్ళీ గేటు చప్పుడు అవుతోంది. తరవాత తలుపు చప్పుడు. గేటుకి తాళం వేసింది. తలుపెలా చప్పుడవుతోందబ్బా? సందేహం లేదు. ఈసారి దొంగవెధవలే. అంటే గోడ దూకి తలుపులు డబడబా బాదేస్తున్నారన్న మాట! ఇప్పుడెలా? తలుపు తీస్తే పొడిచి చంపేస్తారేమో! ఐనా కిందంతా పెసలు ఒలకబోసిందిగా! కాని ఓపక్క భయం పీకుతూనే వుంది. మరోపక్క ఏ వెధవొచ్చినా ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలా అని ప్లాన్ వేస్తోంది.

ఒకవేళ లోపలికి రాగానే, ' ఏరా తమ్ముడూ! పదేళ్ళ క్రితం ఇంట్లోంచి వెళ్ళిపోయావు. ఇప్పుడొచ్చావా? పోన్లే, అక్క ఇంటికే వచ్చావు. అమ్మ నీకోసం బెంగ పెట్టుకుని ఎప్పుడో ఒకప్పుడు రాకపోతావా అని ఎదురు చూసి చూసి చనిపోయింది. అవున్రా, ఆ ఇద్దరూ ఎవరు? (ఆ దొంగ వెధవలు అని మనసులో అనుకుని) నీ స్నేహితులా? చూడు, ఎలా చిక్కిపోయావో? మొన్న రాఖీ పండక్కి నువ్వే గుర్తొచ్చావు. చిన్నప్పుడు ప్రతి ఏడూ రాఖీ కట్టేదాన్ని. గుర్తుందా? ఉండు, తెస్తా. ఇదిగో రాఖీ, కట్టించుకో.'

మళ్ళీ తలుపు బడబడా చప్పుడు. ' అక్కా! తలుపు తియ్యి త్వరగా. వర్షంలో తడుస్తున్నా.'

అరే, నిజంగానే నిజం తమ్ముడొచ్చాడే! అనుకుని చీపురుతో కింద ఒలకబోసిన పెసలు పక్కకి తుడిచి తలుపు తీసింది.

' ఏమే అక్కా! ఎంతసేపటికీ తలుపు తియ్యవేం? బావ ఫోను చేసి చెప్పాడు. కేంపుకెడుతున్నా. మీ అక్కకి తోడుగా వుండు. అసలే రోజులు బాలేవు, అంటే వచ్చాను. గేటుకి తాళం వేసుంటే ఎంతసేపని పిలవను? ఓపక్క వర్షం. అందుకే గోడ దూకి రావల్సొచ్చింది. ఏమిటీ, ఇల్లంతా ఇలా చిందర వందరగా వుంది? బీరువా తలుపులు తెరిచున్నాయి. దొంగలు పడ్డారా ఏమిటి?' అడిగాడు తమ్ముడు ఆనంద్.

' అదంతా తరవాత చెబుతాలే. ముందర బట్టలు మార్చుకో. బాగా తడిసిపోయాయి.'

రాత్రంతా భయంతో నిద్ర లేదు విమలకి. ఐదు గంటలయింది. ఇంకో గంటలో పనమ్మాయి వస్తుంది. బ్రష్ చేసుకుని త్వరగా కింద బట్టలన్నీ తీసి మంచం మీద పడేసింది. అలావుంటే తుడవకుండా వెళిపోతుంది.

ఆనంద్ కి వేడిగా కాఫీ ఇచ్చింది. రాత్రి విమల భయపడడం, దొంగలు పడితే ఎలా ఎదుర్కోవాలో, తన ప్లానంతా చెప్పింది. ఆనంద్ పడీ పడీ నవ్వాడు. ' పోన్లే, మనింటి మొత్తానికి నువ్వే సాహసవనితవి! ఎందుకే అంత భయపడ్డం? దొంగలూ రారు, ఎవరూ రారు. నిశ్చింతగా వుండు.'

మర్నాడు అదే వీధిలో చివరింటివాళ్ళు వూరు వెళ్ళారు. వాళ్ళింట్లో కుక్క వుంది. ఐనా ఆ కుక్కకి మత్తు బిస్కట్లు పడేసి, అర్థరాత్రి రెండింటికి తలుపులు బద్దలుకొట్టి, బంగారు నగలు, వెండి కంచాలు, డబ్బు దోచుకుపోయారు.

మళ్ళీ భయపడింది విమల తనింట్లో కూడా దొంగలు పడతారేమోనని. రాత్రి అవగానే భయం. ఇంటికి తాళం వేసి ఎక్కడికెళ్ళాలన్నా భయం పీకేస్తోంది. రాత్రి గుమ్మం దగ్గిర మళ్ళీ పెసలు ఒలకబోసింది.

ఆనంద్ విమల పరిస్థితి చూసి ధైర్యం చెప్పాడు. ' నువ్వేం భయపడకక్కా. నేనున్నానుగా? ఎందుకంత భయం? ఏ దొంగా రాడు. నువ్వు బెడ్ రూములో పడుకో. నేను హాలులో పడుకుంటాను. సరేనా?'

విమలకి తమ్ముడు ఎంత చెప్పినా దొంగల భయం పీకుతూనే వుంది. అదివరకెప్పుడూ వీళ్ళ కాలనీలో దొంగలు పడలేదు. కాని ఇప్పుడు కాలనీలో దొంగతనాలు జోరుగానే సాగుతున్నాయి. ఆ మధ్య రామారావుగారు అమెరికా వెళ్ళి మూడు నెలలుండి వచ్చారు. తాళాలు పగలగొట్టి వున్నదంతా వూడ్చేసారు.

ఒకసారి విమల, విమల భర్త శంకరం కూడా అమెరికా వెళ్ళి ఆరునెలలుండి వచ్చారు. అదృష్టం బాగుండి ఏ దొంగలు పడలేదు. ఇంట్లో బంగారాలు, వెండి వుంచలేదు. కొన్ని బ్యాంకు లాకర్లో పెట్టి, కొన్ని తీసుకుపోయారు. పైగా వీళ్ళది డోర్ లాక్. తాళంకప్ప వెయ్యనవసరం లేదు. అందుకని ఇంట్లో వున్నదీ, లేనిదీ ఎవరికీ తెలియదు. పైగా గుమ్మానికి గ్రిల్ తలుపులు కూడా వున్నాయి. ఆఁ...ఐనా ఎన్ని వుంటే మాత్రమేం? మహా మహా పెద్ద పెద్ద బంగారు షాపుల్నే అడుగునించి సొరంగాలు తవ్వి దోచేస్తున్నారు. తన ఇల్లో లెఖ్ఖా? దేవుడు కరుణించి, అదృష్టం బాగుండి తన యిల్లు సురక్షితంగా వుంది.

కొంతమంది అడిగారు, ' మీరు ఆరునెలలు అమెరికాలో వున్నారు. దొంగతనం జరగలేదు. మీరదృష్టవంతులు అన్నారు. విమల ఆలోచిస్తూ ఏరోజు ఎలాంటిదో తెలీదు, మన జాగ్రత్తలో మనం వుండడం మంచిదని అనుకుంటూ బీరువా తాళాలు వెయ్యకుండా దగ్గరకి వేసింది. ఒకవేళ బీరువాకి తాళాలు వేసినా అవేం వాళ్ళకి లెఖ్ఖా? తాళాలు బద్దలుకొట్టి మరీ దోచేస్తారు. అందుకని తాళాలు వెయ్యదు. బీరువా ఎలాగూ సేఫ్ కాదని, రెండు వెండికంచాలు, దేముడి వెండిసామాను, కొద్దిపాటి నగలు ఒక బేగులో పెట్టి, ఎవరికీ కనపడిన చోట పెట్టింది. బీరువాలో రోల్డుగోల్డు నగలుంచింది. చుట్టూ తలుపులన్నీ జాగ్రత్తగా వేసి, గది తలుపు బిడాయించి పడుకుంది. అప్పటికే ఆనంద్ గురక పెట్టి మంచి నిద్రలో వున్నాడు. వీడా నాకు సాయం వుండేది? అనుకుని నవ్వుకుంది.

మర్నాడు కాలింగ్ బెల్ మోగుతోంది. తమ్ముడున్నాడు కదా అని స్విచ్ ఆఫ్ చెయ్యలేదు. బాగా తెల్లగా తెల్లారిపోయింది. పనిమనిషి గంగమ్మ గావును అమ్మగారూ, అమ్మగారూ అని అరుస్తోంది. అది ఆంధ్రా పనమ్మాయి. అందుకే అమ్మగారూ అంటుంది. లేచి తలుపు తీద్దామని వెళ్ళేసరికి ఒక్కసారిగా కెవ్వున కేకేసింది విమల. ఆ కేక విని ఆనంద్ లేచి ' ఏమిటే అక్కా, ఏమైంది, అలా అరిచావు?' అనడిగాడు.

' చూడరా కిటికీ గ్రిల్ కోసేసి వుంది. అంటే రాత్రి దొంగలు పడ్డారు మనింట్లో కూడా.' కంగారుగా ఇల్లంతా చూసింది. తను దాచిన బ్యాగు భద్రంగానే వుంది. బీరువా తీసివుంది. రోల్డుగోల్డు నగలు, రెండు పట్టుచీరలు మాయం!!

' ఒరే తమ్ముడూ! ఏ దొంగలూ పడరు అన్నావు. చూడు, కిటికీ కోసేసారు. అయ్యో! కిటికీ దగ్గర కూడా పెసలు పొయ్యాల్సింది. గుమ్మం దగ్గిరే పోసాను.' అంది విమల.

' అసలీ పెసలు పొయ్యడమేమిటే? అరటిపండు తొక్కలో, ఏ నూనో పోస్తే, దెబ్బకి పడినవాళ్ళు పైకి లేవరు.'

' ఆ ఆలోచనా వచ్చింది. ఆ అరటిపళ్ళన్నీ నేనెక్కడ తినను? ఐనా అరటిపండు తొక్కలమీద కాలేసి జారిపడితే, మళ్ళీ లేవరు. మూడు నెలలు బెడ్ మీదే. ఆ గోలంతా నేనెక్కడ భరించను? పడినవాడు లేచేలా వుండాలి. ఒకసారి మా అత్తగారికి అలాగే జరిగింది. అరటిపండు తొక్క మీద కాలేసి జారిపడి, కాలు విరిగి మూడు నెలలు మంచం మీదే వుంది. ఇంక ఆ చాకిరీ అంతా నేనే చెయ్యాల్సి వచ్చింది. ఇంక నూనె పోస్తే ఇల్లంతా కడుక్కు చావాలి. అదో చాకిరీయా నాకు?'

' అక్కా, నీ బుర్ర సూపరే! ఉపాయాల పుట్ట! '

' అమ్మగారూ! మీరు చాల అదృష్టవంతులండీ. నేను చేసే ఇంటికాడ సుందరమ్మ గారి ఇంటో దొంగలు పడి కత్తితో బెదిరించి, మెడలో వున్న నాలుగు తులాల సూత్రాల తాడు, నల్లపూసలు, చేతి నాలుగు జతల గాజులు పట్టుకు పొయ్యారండి. మొగుడ్ని, పెళ్ళాన్ని తాళ్ళతో కట్టేసి, మత్తుమందిచ్చి ఇంట్లో వున్నదంతా వూడ్చుకు పోనారండి ఆ దొంగసచ్చినోళ్ళు. ఎట్టయినా మీరు శానా ధైర్యవంతులండి. మీ సాహసానికి, మీ ఉపాయానికి మెచ్చుకోవాలండి. ఆ రెండు సీరలు, రోల్డుగోల్డు నగలు పోతే పోనాయి. మీరు క్షేమంగున్నారు. అదే సాలు.' అంటూ పనమ్మాయి విమలని తెగపొగిడేసి, పని చేసి వెళిపోయింది.

వెంటనే కార్పెంటర్ని పిలిచి కిటికీ పెట్టించింది. ఇక ఏ దొంగలూ పడరులే ఒకసారి పడ్డాక, పెసలు ఒలక పోయక్కర్లేదులే అనుకుంటూ తృప్తిగా పడుకుంది. మళ్ళీ తెల్లవారుజామున నాలుగింటికి కాలింగ్ బెల్ మోగింది. నిద్రలో వినిపించలేదు. తలుపు బడబడా చప్పుళ్ళు వినిపిస్తున్నాయి.

మళ్ళీ దొంగలొచ్చారేమోనని గురక పెట్టి నిద్ర పోతున్న తమ్ముడ్ని లేపింది.

ఆనంద్ ' నువ్వేం కంగారు పడకక్కా. వుండు, ఆ దొంగాడి భరతం పడతాను.' అంటూ బైట లైటేసాడు. ఆనంద్ తలుపు తీస్తుంటే, ' ఒరేయ్ జాగ్రత్త. అసలే నీ అన్ని వేళ్ళకీ ఉంగరాలున్నాయి. ఉంగరాలిమ్మని పొడిచి చంపేస్తాడేమో, ఉంగరాలు తీసేసి, అన్నట్టు ఆ మెళ్ళో గొలుసు తళతళ మెరుస్తూ కనిపిస్తోంది. అది కూడా తీసెయ్యి. ఆ.......ఇప్పుడు తలుపు తియ్యి.' అంది.

తలుపులు బాదేస్తున్నాడు. ' ఆనంద్! ఆనంద్! విమలా! తలుపు తియ్యండి.' అని అరుస్తున్నాడు.

' ఒరేయ్, మన పేర్లు కూడా తెలిసిపోయాయిరా ఆ దొంగసచ్చినోడికి. ఇదుగో కర్ర. తలుపు తీసి ఒక్కటెయ్యి. లేకపోతే నువ్వు తలుపు తియ్యి. లోపలికి రాగానే కర్రతో ఒక్కటేస్తాను.' అంది విమల.

ఆనంద్ తలుపు తీస్తుంటే గమ్మున తలుపు తోసుకుంటూ సూట్ కేసుతో లోపలికొచ్చిన శేఖరం తలమీద ఒక్కటేసింది. అదృష్టం బాగుండి ఆ కర్ర పక్కకి తగిలినందువల్ల శేఖరం బతికిపోయాడు.

' అక్కా! బావగారే! దొంగాడేమో అని భయపెట్టి నువ్వు అనవసరంగా భయపడ్డావు. ఏం బావా, వస్తున్నట్టు ఫోన్ చెయ్యక పోయావా?'

' ఎన్ని సార్లు చేసానో. కవరేజి ఏరియాలో లేదు అని వస్తోంది.'

ఆ మర్నాడు ఆనంద్ ఊరికెడుతూ, ' తల్లీ! నీకో నమస్కారం. నీ సాహసానికి జోహార్లు. మీ ఆయనొచ్చాడుగా? ఇక నే వెడతా. బావా! నువ్వెక్కడికెళ్ళినా ఈ సాహసవనితని కూడా తీసికెళ్ళు. ఎవరొచ్చినా దొంగాడనుకుని బుర్ర బద్దలుకొడుతుంది. ఇహ నే వస్తా. అన్నట్టు మీ ఇంటికి నేనెప్పుడన్నా వస్తే నా బుర్ర కూడా బద్దలు కొట్టకే అక్కా, పెళ్ళాం బిడ్డలున్నవాణ్ణి.' అంటూ ప్రయాణమయాడు సూట్ కేస్ తీసుకుని.

❖❖❖❖❖

# విన్నపమయ్యా శ్రీహరీ!

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



ప.| హరీ.......శ్రీహరీ..........!

నాదు మొఱలను వినవా ఒక పరి ||

అ.ప.| ఖలవిదారీ.....ఓ మురవైరీ

విన్నపమయ్యా....వినరావయ్యా || హరీ||

చ.| నేనను భావన - నాకేమున్నది?

నీవే నేనని - నా మనసన్నది

నా చేతలు నీ - సంకల్పితమే

కరణములన్నీ - నీకర్పితమే || హరీ||

చ.| మదిలో కోర్కెల - మడియగ జేయుము

మధురముగా నా - తలపుల నిలువుము

మోహము వలదు - పాశము వలదు

నీ పదసన్నిధి - పెన్నిధి నిడుము || హరీ||

చ.| ఎదలో వెతలను - భంగము జేయుము

అంతరంగమున - నీవే నిలువుము

ఆరడి వలదు - క్లేశము వలదు

హాయిగ పిలుచుకో - త్రాసము వలదు ||హరీ||

చ.| ప్రాణోత్క్రమణము - కలిగెడు వేళ

జీవనయాత్ర - ముగిసెడు వేళ

ఓం నమో నారాయణాయ, ఓం నమో నారాయణాయ

అని నా నాలుకపై నీ - నామముంచుమా

నా భావములో నీ - రూపముంచుమా || హరీ||

ఈ పాటకు సంగీతం సమకూర్చి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారు ఆలపించిన ఈ గీతం క్రింది లింకు ద్వారా వినవచ్చు.

https://www.youtube.com/watch?v=ToQMVgTM8no

# ప్రభాతకమలం

శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా

1968 డిసెంబర్ 31

స్థలం; మద్రాసు మెరీనా బీచ్

ఓ గంటసేపటి నుంచి ఏమండీగారు చాలా ధీర్ఘాలోచనతో, చేతులు వెనక్కి పెట్టుకొని కాసేపు, పక్కన పెట్టుకొని కాసేపు, గడ్డం రాసుకుంటూ కాసేపు అటూ ఇటూ అచార్లూ పచార్లూ చేస్తున్నారు.నేను ఏమండీగారి వెనక ఆ కవాతు చేయలేక, కొత్త కావటం తో మొహమాటం తో ఏమి చెప్పలేక అలాగే నీరసంగా తిరుగుతున్నాను. అప్పటికి మా పెళ్ళై పది రోజులైంది.తిరుపతి లో స్వామివారికి వైభవంగా కళ్యాణం చేయించి, బెంగుళూర్ వెళుదామనుకున్నాము.కళ్యాణం ఐతే వైభవం గానే జరిపించాము కాని స్వామివారు, ఫాగ్ బాగా పడుతోంది, బెంగుళూర్ కు బస్ లు వెళ్ళటం లేదు, మద్రాస్ వెళ్ళండి అని ఆదేశించటం తో ఇదో ఇలా మద్రాస్ లో నాలుగురోజులుగా తిరుగుతున్నాము. ఇంతకీ ఈ అచార్లూ పచార్లూ ఎందుకయ్యా అంటే, ఏమండీగారు నన్ను ఏమని పిలవాలి అని అన్నమాట. కమలను నానా విధాలుగా తిప్పారు. కొన్ని ఏమండీకి నచ్చలేదు. కొన్ని మొహమాటం గా ఊ అని బుర్రూపినా నాకు నచ్చలేదని ఏమండీకి తెలిసిపోతోంది. సమస్య పది రోజులైనా ఓ కొలిక్కి రాలేదు. కనీసం ఇప్పుడైనా ఏదైనా తోస్తే బాగుండు అని నేను అనుకుంటుండగానే ,గబుక్కున వెనక్కి తిరిగి "అవును తెలుగు అక్షరాల నుంచే ఎందుకు ?ఇంగ్లీష్ లెటర్స్ లో నుంచి కూడా మార్చవచ్చు కదా?" అన్నారు.గబుక్కున తిరగటం తో కింద పడబోతున్న నేను , నిలదొక్కుకొని "అవును" అన్నట్లు తలాడించేసాను.ఇహ KAMALA లో నుంచి ఏవి తొలిగించాలి అని వాటిని తిరగేసి మరగేస్తున్నారు. నేనూ ఏమి చెపుతారా అని ఆసక్తిగా చూస్తున్నాను. KA తీసేసి, మ కు ధీర్ఘమిచ్చి, " మాల" అంటే ఎలా ఉంది అన్నారు? ఓ బాగుంది అన్నాను. ఆవిధం గా యాభైఏళ్ళ క్రితం డిసెంబర్ 31 న మాల గా పునర్జన్మ ఎత్తానన్నమాట :)

పునర్జన్మ తో పూనా ల, మిలిటరీ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏమండీ గారి కోర్స్ తో, కొత్త కాపురం ఇట్టే తిరిగి కొత్త సంవత్సరం వచ్చేసింది. నా మొదటి న్యూఇయర్ పార్టీ. అబ్బా ఎంత ఎక్సైట్ మెంట్ .నాకే కాదు మా ఫ్రెండ్స్ అందరికీ కూడా! కోర్స్ ఆఫీసర్స్ అంతా కొత్తగా పెళ్ళైన వాళ్ళు. అందులోనూ రాఫ్ట్ ఫ్లోర్ ఆన్ రివర్ ( డాన్స్ ఫ్లోర్ రివర్ మీద చెక్కబల్లల తో). ఫేమస్ బాండ్ అదుర్స్. ఇక చీఫ్ గెస్ట్ ఎవరూ టాప్ హీరోయిన్స్ లల్లో ఒకరైన తనూజ. అన్నీ ఏర్పాట్లూ అదుర్స్. మరి మా ప్రిపరేషన్స్ కూడా అందుకు తగ్గట్టు ఉండాలిగా. అబ్బాయిలంతా పెళ్ళి సూట్ లు డ్రైక్లీంగ్ చేయించి, కొత్త టైలు, స్మార్ట్ హేర్ కట్టింగ్స్ తో తయార్. అమ్మాయిలు పెళ్ళి బెనారసీ చీరలు పక్కన పడేసి కొత్తగా వస్తున్న ప్రింటెడ్ సారీస్, నేల్ పాలిష్, లిప్ స్టిక్ లతో తయార్. ఇంక హడావిడే హడావిడి. డాన్స్ క్లాస్ లో చేరాము. డాన్స్ మాస్టర్ మీకే ఈ కొత్త స్టెప్స్ నేర్పిస్తున్నాను అని ఏవేవో విన్యాసాలు చేయించేవాడు! ఏమండీ సీరియస్ గా, నేను ఈజీబూజీ గా డాన్స్ నేర్చుకున్నాము. వస్తున్నది టాప్ హీరోయిన్. మరి మన మేకప్ కూడా ఆ హీరోయిన్ కు తగ్గట్టు ఉండాలా వద్దా :) మనకేమీ ఆ భయమేమీ లేదు ఎందుకంటే అప్పటి కల్లా డాన్స్ ఏమో కాని వంట తో పాటు మేకప్ కూడా బాగా నేర్చేసుకున్నాను. ఎదురు చూస్తున్న 31 వచ్చేసింది! హేర్ స్టైల్ కోసం, ఇంత జుట్టు ఎందుకిచ్చావు దేవుడా అని ఏడ్చుకుంటూ బాక్ కోంబింగ్ చేసుకుంటూ ఉంటే, ఏమండీ గారు నా కఫ్ లింగ్స్ పెట్టు, నా షర్ట్ నెక్ బటన్ పెట్టు, నా టై సరి చేయి, కాలర్ సరి చేయి అని ఒకటే పిలవటం. అసలు నాకు తెలీక అడుగుతాను అమ్మాయిలా తయారవ్వాల్సింది అబ్బాయిలా ? (ఇదే మా ఫ్రెండ్స్ అందరమూ తరువాత చెప్పుకొని కొంపదీసి వీళ్ళంతా తనూజ కు లైన్ వేయటం లేదు కదా అని అపోహ పడ్డాము. మొత్తానికి అందరూ బ్రహ్మాండమైన మేకప్ లతో, డాన్స్ తో పార్టీ అదరగొట్టేసారు. కాకపోతే ఈ మధ్య తెలిసిన సంగతేమిటంటే ఆ డాన్స్ మాస్టర్ దగ్గరకు అందరూ వెళ్ళారు. ప్రతివాళ్ళ తో మీకే కొత్త స్టెప్ అంటూ బాగానే ఫీజ్ గుంజి, రాజేష్ ఖన్నా టోపీ పెట్టాడు :) అందుకే అందరికీ విడివిడి క్లాస్ లు, వేరే వేరే టైంలల్లో

తీసుకున్నాడు. హోరినీ అని ఇప్పుడు తీరిగ్గా హాశ్చర్య పోతే ఏమొస్తుంది :) ఆ తరువాత సికింద్రాబాద్ లో కోర్స్.సింకింద్రాబాద్ క్లబ్ కు మారింది సీను. అప్పటి నుంచి, ఇప్పటి వరకు చాలా వరకు మా న్యూఇయర్ పార్టీ కి సికింద్రాబాద్ క్లబ్ నే వేదిక.
అలా. . . అలా . . . ఆటపాటలతో వికసించిన మా 'ప్రభాతకమలం' లో ఎన్నో వడిదొడుకులను, సుఖ సంతోషాలను ఒకరికివకరమై పంచుకున్నాము. ఎన్నో మధురానుభూతులను ఆస్వాదించాము. అవే మా ఏమండీ, నేనూ కలిసి రాసుకున్న ఈ "ఏమండీ కథలు."  కథ ఏమండీది. కథనం నాది. ముగింపు విధాతది .

(సాహితి- 1-1-2019)

❖❖❖❖❖




❖❖❖❖❖

# జీవన యానం............

శ్రీమతి జయలక్ష్మి అయ్యగారి, హైద్రాబాద్

వంట.......రాదు., పని..రాదు.

చిన్న పిల్ల పాపం పదహారు సంవత్సరాలే కదా! అనుక్కుందుకు లేదు. ఆ వయస్సుకు చక్కగా పని చేసేవారుంటారు. మనకి పని, వంట ఇష్టం లేదు, అస్సలు రాదు. ఎంగిళ్ళు ఎత్తమంటే ఒళ్ళు మంట. ఇదీ పెళ్ళికి నా పరిస్థితి.

సరే! పెళ్లి అవ్వగానే హైదరాబాద్ కాపురం..........కొత్త ఇంట్లోకి తూర్పు లోంచి దేముడిని పట్టుకుని ఎంటర్ అవ్వమని పెద్దల సూచన. మరి మనకి తూర్పు పడమరలు తెలిస్తేగా, వెంట పెద్దలుంటేగా? హడావిడిగా దేముడిని పట్టుకుని పడమర ఫేసింగ్ ఉన్న మెయిన్ డోర్ లోంచి ఇంట్లోకి ఎంటర్ అయ్యా.......

అయ్యా బాబోయ్ ! నస నస నస. ఎవరు? ఇంకెవరు? మా శ్రీవారు...... పోనీ తూచ్! మళ్ళీ ఇంట్లోంచి బయటకు వెళ్లి పోయి తూర్పు లోంచి వస్తానంటే కుదరదుట. అంత వరకు బావగా కబుర్లు చెబుతూ, ప్రేమిస్తూ, సినిమాలు చూపిస్తుండే శ్యామసుందరం బావ ఏమిటి మొగుడయ్యేసరికి ఇలా నస?

ఇంతలో వంట స్టార్ట్.........పాపం తనకు కూడా వండడం రాదు...అయినా నాకు సూచనలిచ్చే పేరుతో మెయిన్ వంట పనులు తను చేస్తూ నన్ను బీరకాయ కొత్తిమీర కారం చేస్తానని, బీరకాయలు తరగమన్నారు. అంటే అసిస్టంట్ పనులన్న మాట. నేను ముద్ద పప్పూ, ఆలుగడ్డ వేపుడూ, కంది పొడి, మజ్జిగా అన్నం తప్ప తినను. ముఖ్యంగా మజ్జిగ నా జీవన ఆధారం. ఈ పరిస్థితిలో బీరకాయ ఎవరైనా వేపుడు చేస్తారు కానీ, కొత్తిమీర, ఖారం చేస్తారా? కొత్తిమీర ఖారంట కొత్తిమీర ఖారం అని మనస్సులో గునుపు. (వంటలన్నీ తెలిసి చచ్చినట్లు, తినడం రాని వాళ్లకి వివరాలేం తెలుస్తాయి)

సరే ఇక తప్పదు కదా తరగడం మొదలెట్టాను... దానికి తొక్క తీయడం రాక పెద్ద పెద్ద పెచ్చులు పీకి, బీరకాయ పెన్సిల్స్ రెడీ. అవి కొంచెం పొడుగ్గా బెత్తాల్లా ఉండి ఉంటే రెండు తగిలించాలని పించేది బహుసా. కాకపోతే మరీ కొత్త పెళ్ళాం, కొత్త కాపురం బెదిరి పోతానని ఊరుకుని ఉంటారు. అన్నట్లు బాగ్రౌండ్ మ్యూజిక్ లాగా నస, నస, నస.

ఇంతటితో సరి పోయిందా? ఇప్పుడు పచ్చిమిరపకాయలూ, కొత్తిమీర ఉప్పు కలిపి దంచాలి. లక్కీగా అక్కడ ఒక బుజ్జి రోలు నేలలో తాపడం చేసి ఉంది , పక్కనే ఒక చిన్న రోకలి కూడా ఉంది. దానిని కడిగి, దానిలో ఈ పదార్థాలు వేసి దంచడం మొదలెట్టా. కడిగాక నీళ్ళు అన్నీ గుడ్డ పెట్టి తుడవాలనే ఇంగితజ్ఞానం లేక పోడం వల్ల దానిలోంచి పచ్చిమిరపకాయలు ఎగిరి కంట్లో పడ్డాయి, అయ్యో కళ్ళు మంట అని ఏడ్చుకుంటూ.....దంచుతూ

పచ్చిమిరపకాయను కదుపుతున్న ఆ కుడి చెయ్యితో కన్నీళ్లు తుడుచుకునే ప్రయత్నం చేశా...............అమ్మో నాయనో.......బాబోయ్.....మంట.....మంట....మంట.. పరాకాష్ట లో ఉంది మంట. ఆ టైములో మరి మన బాగ్రౌండ్ మ్యూజిక్ మాటేమిటి? ఉండొద్దూ? ఖంగారు పడకండి. నిక్షేపంగా ఉంది. నస, నస, నస.

మరి చేసినది తప్పేను, రాంగ్ ఫేసింగ్ లోంచి ఎంటర్ అయ్యాను కదా.. కానీ ఏమయ్యింది సుఖంగా, శుభ్రంగా ఉన్నాం.....కుడి ఎడమైతే పొరబాటు లేదోయ్! ఓడి పోలేదోయ్!

అప్పుడర్థమయ్యింది పెళ్ళంటే ఊసులు, గుసగుసలూ, కోపాలూ, తాపాలూ, నసలూ, నసుగుళ్ళూ, గునుపులూ, అప్పుడప్పుడు గునపాలూ......... ఏది ఏమైనా భార్యా భర్తల మధ్య కోప తాపాలు అద్దం మీద అవగింజలా అరక్షణంలో జారి పోవాలి. మేము అవలంబించిన ఈ చిన్న సూక్తి ఇది..........

❖❖❖❖❖



# శిధిల నగరం – 1

(నెవిల్ షూట్ నవల "Ruined city" కి అనువాదం)

అనువాద కర్త: జి.వి.సోమనాధ శాస్త్రి (సోమసుధ), హైద్రాబాద్

ముందుమాట.

ఆంగ్ల నవల "రూయెండ్ సిటీ" ని ప్రస్తుతం "శిధిలనగరం"గా మీ ముందుకు తెస్తున్నాను. సాధారణంగా ఇంగ్లీషులో ఉండే కాంప్లెక్స్, కాంపౌండ్ వాక్యాలను కత్తిరించి, చిన్న చిన్న వాక్యాలుగా వ్రాసి స్వేచ్ఛగా అనువదించాను గనుక ఇది మక్కికి మక్కీ అనువాదం కాదని పాఠకులు గమనించాలి. అంతేగాక ఆ రోజుల్లో విశదంగా వ్రాసిన కొన్ని విషయాలను, ముఖ్యంగా కథాపరంగా అనవసరం అనిపించిన వాటిని కథ నిడివిని తగ్గించటానికి, చదివే వారికి విసుగు పుట్టకూడదని కొన్ని చోట్ల వదిలివేయవలసి వచ్చింది. దానికి నన్ను క్షమించాలి.

ఇక ఈ నవల వివరాల్లోకి వెడితే. . . ఈ నవలను వ్రాసిన నెవిల్ షూట్ లండనులోని ఈలింగ్ లో 1899 లో జన్మించారు. 1922 లో ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకొని, సఫ్లోక్ రెజిమెంట్ లో సైనికుడిగా చేరి మొదటి, రెండవ ప్రపంచయుద్ధాల్లో పాల్గొన్నారు. 1950 లో అతను ఆస్ట్రేలియాకి వలస వచ్చి అక్కడే స్థిరపడి, 1960 లో గుండెపోటుతో మరణించారు. ఆయన పగలంతా ఇంజనీరుగా పనిచేస్తూ సాయంత్రం వేళల్లో తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించేవారు. ఇప్పుడు మీరు చదవబోయే కథను నెవిల్ షూట్ 1938 లో వ్రాశారు.

ఈ నవలలోకి వెళ్ళే ముందు దీని రచనాకాలంలో ఉన్న పూర్వరంగాన్ని కొద్దిగా మీ ముందుకు తెస్తున్నాను. ఈ శతాబ్దంలో కరోనాతో ప్రపంచం అల్లకల్లోలమైంది. సరిగా వంద సంవత్సరాలకు పూర్వం మరొక రోగం ప్రపంచాన్నే అతలాకుతలం చేసింది. అదే 1914 నుంచి 1918 వరకు సాగిన మొదటి ప్రపంచ యుద్ధం. వైశాల్య పరంగా చిన్నవైన కొన్ని యూరప్ దేశాలు అనేక దేశాలను ఆక్రమించుకొని పెత్తనం చేయటంతో బానిస దేశాల్లో తిరుగుబాట్లు మొదలయ్యాయి. సెర్బియా పౌరుడైన గావ్రిలో ఆస్ట్రియా-హంగేరీ పాలకుడైన ఫెర్డినాండ్ యింటిపై దాడి చేసి, అతణ్ణి, అతని భార్యను, కుమారుణ్ణి తుపాకీతో కాల్చి చంపాడు. అలా రాజుకొన్న అగ్ని అంతర్యుద్ధంగా మారటంతో రష్యా తన మిత్రపక్షమైన సెర్బియాను బలపరిచింది. దానితో ఆస్ట్రియా, హంగరీ దేశాలు తమ మిత్రపక్షమైన జర్మనీ సాయాన్ని కోరాయి. బ్రిటను, ఫ్రాంసు, ఇటలీ, రుమేనియా, జపాను, అమెరికా తమ మిత్రదేశమైన రష్యా వెనుక నిలబడ్డాయి. బలహీనమైన దేశాల వెనుక బలమైన దేశాలు చేరటంతో 1914 జూలై 28 న ఆధిపత్యపోరు ప్రారంభమైంది. భారతదేశం కూడా తమ పాలకదేశమైన బ్రిటనుకి మద్దతు తెలుపక తప్పలేదు. అలా రేగిన మొదటి ప్రపంచ యుద్ధం సుమారు 4 సంవత్సరాలు కొనసాగింది. అన్ని దేశాలు తమ ప్రతిష్ట నిలుపుకోవటానికి తమ దేశంలో ఉన్న సంపదను, బంగారపు నిల్వలను యుద్ధసామగ్రిపై వెచ్చించి , అధునాతన యుద్ధపరికరాలను కొనుగోలు చేసి వినియోగించారు. ఈ యుద్ధంలో ప్రపంచ వ్యాప్తంగా సైనికులైతేనేమి, పౌరులైతేనేమి మొత్తం 16 మిలియన్లకు పైగా బలయ్యారు. ఆయా దేశాల్లో సంపదంతా యుద్ధభూమికి తరలిపోవటంతో ఆర్ధికమాంద్యం పొడసూపి అనేక ఆర్ధిక సంస్థలు పతనమయ్యాయి. ఫలితంగా నిరుద్యోగం, ఆర్ధిక సంక్షోభం భయంకరమై, ఆయా దేశాల్లో ప్రజల తిరుగుబాట్లు మొదలయ్యాయి. 1917 లో రష్యను చక్రవర్తిపై జరిగిన తిరుగుబాటుతో రష్యా ప్రపంచయుద్ధం నుంచి వెనకడుగు వేసింది. చివరకు దాని మిత్ర దేశాలు కూడా వెనక్కి తగ్గి జర్మనీతో ఒప్పందానికి దిగి మొదటి ప్రపంచయుద్ధానికి 1918 లో తెరదించాయి.

అలా ఆర్ధిక సంక్షోభం తలెత్తిన నేపధ్యంలో ఈ నవల కథ సాగుతుంది. ఇక కథలోకి వెళ్దాం.

**********************

శీతాకాలంలో హెన్రీ వారన్ వ్యాపారం అద్భుతంగా వేగాన్ని పుంజుకొంది. దేశంలో ఆర్థిక మాంద్యం తాండవిస్తున్నా, వారన్ సన్స్ అండ్ మోర్టిమర్ బాంకింగ్ వ్యవస్థపై దాని ప్రభావం అంతగా పడలేదు. అతనికి వైవాహిక జీవితంపై కన్నా పేరుకొనిపోయిన ఆఫీసు పనిపై శ్రద్ధ ఎక్కువైపోయింది.

హెన్రీ వారన్, వారన్ సన్స్ అండ్ మోర్టిమర్ అనే ప్రయివేట్ బాంకింగ్ సంస్థను నడిపిస్తున్న చురుకైన బాంకర్. బాంకులో డిపాజిట్లుగా సేకరించిన సొమ్మును స్వదేశ, విదేశాల్లో నడుస్తున్న భారీ ప్రాజెక్టు పనులకు అప్పులిచ్చి వ్యాపార చేయటం, దేశీయ మరియు విదేశీ సంస్థలు జారీ చేసే కంపెనీ వాటాలకు పూచీదారుగా ఉండి, వాటిని లండన్ స్టాక్ మార్కెట్లో ప్రజలకు జారీ చేయటంలో సహకరించటం అతని ఆర్థిక సంస్థ-కం-బాంక్ ప్రధాన విధి. లాభాపేక్ష కన్నా తాను చేపట్టిన కార్యంలో సొమ్ము భద్రతపై వారన్ ఎక్కువ శ్రద్ధ కనబరుస్తాడు. తాను అప్పులివ్వబోయే కంపెనీల తీరు తెన్నులను పూర్తిగా అధ్యయనం చేసి, అవి లాభసాటి ప్రాజెక్టులంటేనే ముందుకెళ్ళేవాడు. అలా గత పక్షం దినాలుగా రాత్రి, పగలు ఆలోచించకుండా విదేశాల్లో అనేక సమావేశాలు, చర్చల్లో పాల్గొని తన వ్యాపారాన్ని నడుపుకొస్తున్నాడు.

ఆ రోజు శుక్రవారం అతనికి పని ఒత్తిడి బాగా తగ్గిన రోజు. అతను ఉదయం హైన్రాత్ తో కొద్దిసేపు మాట్లాడి, ఫిన్నిష్ వ్యాపారం ఒక అడుగు ముందుకు వేసిందని తెలుసుకొన్నాడు. మోరీస్లే కార్పొరేషన్ మండలి సభలో అనుకొన్న ఫలితం రాలేదని అతని కార్యదర్శి తెలియపరచాడు. అతనికి మండలి సభ్యులతో సాయంత్రం నాలుగు గంటలకు కార్యదర్శి సమావేశాన్ని ఏర్పాటుచేశాడు.

కలవరపడే మనసుతో ఒంటరిగా వారన్ మధ్యాహ్న భోజనాన్ని ముగించాడు. "కార్పొరేషన్లకు డబ్బు అవసరం లేకపోతే అసలు వాటిని ఏర్పరచనే కూడదు. సాధారణ ప్రజల్లాగే తమ దగ్గర ఉన్న గుడ్డ పరిధిలోనే దుస్తులను కుట్టించుకునే ప్రయత్నం చేయాలి" అంటూ విసుక్కొన్నాడు.

ఆ రోజు సాయంత్రం మోరీస్లే కంపెనీ సభ్యులతో సమావేశమయ్యాడు. పావుగంటలోనే సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

"మిస్టర్ వారన్! మీ యిష్టం" కోపంతో ఎర్రబడ్డ ముఖంతో అధ్యక్షుడు తన విముఖత చూపించాడు. "పార్కు రసీదులను అనుమతించాక, స్థానిక పన్నుల మీద మరొక నాలుగు పెన్నీలు ఎక్కువ పడతాయి. మండలి దానికి ఒప్పుకోదు." మోరీస్లే కార్పొరేషను స్థానికంగా ఉన్న ఖాళీ స్థలాలను సేకరించి, వాటిని అభివృద్ధి చేసి అమ్మాలని భావిస్తోంది. దానికి కావలసిన ఆర్థిక సాయం కోసం ఋణాన్ని ఆశించి, వారు హెన్రీ వారన్ దగ్గరకు వచ్చారు.

"పన్ను కట్టేవాళ్ళు కూడా దీనికి అంగీకరించరు" బుల్లక్ అన్నాడు. "వచ్చే నవంబర్ కి కాదు."

"పెద్దలకు నా క్షమాపణలు" వారన్ స్థిమితంగా చెప్పాడు .

కొద్ది క్షణాల నిశ్శబ్దం.

మిస్టర్ బంగ్ భారంగా గాలి పీల్చుకొన్నాడు. "కానీ పడమటి రోడ్డులో మనమీ స్థలాలను సిద్ధం చేయగలిగితే, మోరీస్లే లో ఒక సీసా కర్మాగారం ప్రారంభించాలని చూస్తున్నారు. ఆరంభ దినం నుంచే అక్కడ డెబ్బై మంది ఉద్యోగస్తులుంటారు."

"మిస్టర్ వారన్! అదే మనక్కావలసినది" అధ్యక్షుడు అందుకొన్నాడు. "ఈ రోడ్ల అభివృద్ధి, స్థలాలను సిద్ధం చేయటం, మన పెట్టుబడిని ఉత్పాదకం చేస్తుంది. మనం పరిహారంగా బయట చాలా తక్కువ చెల్లిస్తాం. ఫాక్టరీ స్థలాల్లో ఎక్కువ ఆదాయాన్ని పొందుతాం. దాని వల్ల మీరనుకొన్నట్లు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాల్సిన అవసరమేదీ నాకు కనిపించటం లేదు." బాంకు ఋణం మంజూరు కావాలంటే, వారి పత్రాలలో బాంకుకు చెల్లించాల్సిన వడ్డీ కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్న క్లాజు ఉండాలన్నది వారన్ పెట్టిన నిబంధన.

"సర్ థామస్! దానికి మెచ్చుకొంటున్నాను. కానీ నిజానికి ఈ పథకానికి మీరు ఖర్చు పెట్టిన మొత్తమే తిరిగివస్తే, కేవలం సాధారణ వడ్డీని వసూలు చేయటంలో నాకెలాంటి అభ్యంతరం లేదు" అంటూ వారన్ చెప్పాడు.

"మీ దృష్టిలో చూస్తే మాకు ప్రయోజనం లేదు" బుల్లక్ అన్నాడు. "ఫాక్టరీ స్థలాలను అభివృద్ధి చేయాలంటే స్థానిక పన్నులను జోడించక తప్పదు. అలా పన్నులను కలిపితే వాటిని ఎవరూ తీసుకోరు. దానివల్ల పెట్టిన సొమ్మంతా నిష్ఫలమవుతుంది."
"అది ప్రమాదకరమే కావచ్చు" వారన్ అన్నాడు. "కానీ అది మీ యోచనకు సంబంధించినది."
"అవును" బుల్లక్ అన్నాడు. "నేనది గమనించాను. ఈ మోరీస్లే మొత్తం మట్టిగొట్టుకొని పోయినా మీ డబ్బు రాజమార్గంలో మీకు రావాలి."
వారన్ తన మోచేతులను బల్లపై ఆనించి ముందుకు వంగాడు. "ఇది బాంకు" అన్నాడతను. "మరొక మాటలో చెప్పాలంటే మంచి పేరున్న బాంకు మిస్టర్ బుల్లక్!" ప్రతికూలమైన నవ్వొకటి అతని ముఖంపై కదలాడింది. "లేకుంటే పెద్దమనుషులైన మీరు ఈ సాయంత్రం యిక్కడ ఉండేవారు కాదు. మేము సొమ్మును డిపాజిట్ల రూపంలో సేకరిస్తాం. వాటికి భద్రత కల్పించాల్సిన వ్యాపార ధర్మం మాకుంది. మంచి భద్రతానియమాలతోనే ఆ సొమ్మును మేము తక్కువ వడ్డీకి బయటవారికి అప్పులిస్తాం. డిపాజిట్ల సొమ్ముతో స్పెక్యులేషన్ వ్యాపారం చేయటం, అపాయాలను కొని తెచ్చుకోవటం మా వ్యాపారంలో భాగం కాదు. అలా చేయటం మా డిపాజిటర్లతో మా ఒడంబడిక కాదు, మా విధానమూ కాదు."
బుల్లక్ తన కుర్చీలోంచి హుందాగా లేచి నిలబడ్డాడు. "మిస్టర్ వారన్! మంచిది" అన్నాడు. "మీరొక బాంకు. చిక్కుల్లో యిరుక్కోవటం మీకు యిష్టం లేదు. ఈ మోరీస్లేలో దూరదృష్టి గల వ్యాపారులం గనుక, రాత్రికి రాత్రే దుకాణం ఎత్తేసే ఆర్థిక సంస్థలను ఆశ్రయించకుండా, మీ దగ్గరకొచ్చాం. మీరు స్టీవెంటన్ లో అప్పు యిచ్చారని మాకు తెలుసు. కానీ ఈ కౌన్సిల్ ఛాంబర్ లో మనం విశ్లేషించినట్లే, దాని విషయంలో కూడా మీరు ఆలోచిస్తే మంచిది" అంటూ కొద్ది క్షణాలు ఆగాడు.
"మూడేళ్ళ క్రితం మోరీస్లేలో నిరుద్యోగులు పదిహేను వందలు కూడా లేరు" అతను తిరిగి చెప్పసాగాడు. "గత సంవత్సరం అది ఏడు వేలయింది. ఈ సంవత్సరం తొమ్మిది వేల అయిదువందలు. అంటే పన్నెండు శాతం కన్న ఎక్కువ మోరీస్లేలో ప్రజలు ముష్టెత్తుకొంటున్నారు మిస్టర్ వారన్! ఆ సంఖ్య యింకా పెరిగిపోతోంది" అంటూ అతని వైపు ఆశగా చూశాడు. " మోరీస్లే శ్రమను నమ్ముకొనే పట్టణం. ఎప్పుడూ అంతే! ఈ ప్రాంతం ఏనాడూ నిరాశకు లోనైన ప్రాంతం కాదు. ఇకపై ఎప్పుడూ నిరాశతో కుంగిపోదు. మండలిలో దానిపై పోరాటం చేయటానికే పూనుకొన్నాం. ఇక్కడ నిరాశ తాండవించకూడదన్నదే మా ప్రయత్నం. మా లక్ష్యానికి కట్టుబడి ఉండటానికి బాంకు సాయాన్ని మేము కోరుతున్నాం. ఇక్కడి స్థలాలను కొత్త ఫాక్టరీల స్థాపనకు అనువుగా తయారుచేయటానికి మాకు సహకరించమని కోరుతున్నాం. మోరీస్లేలో దీన్ని మేము స్పెక్యులేషనుగా చూడం. సాధారణ అభివృద్ధిగా చెప్పుకొంటాం. ఇక్కడ యువతకు పని కల్పించటం మోరీస్లేలోని ప్రతి పౌరుడి విద్యుక్తధర్మంగా మేము పరిగణిస్తాం. అవి బాంకులైనా, ఎవ్వరైనా!" అంటూ మళ్ళీ కొద్ది క్షణాలు ఆగాడు.
వారన్ తన ఆర్మ్-చైర్ లో వెనక్కి జారబడి "క్షమించండి" అన్నాడు.
"ఊ! మీరు చెప్పినట్లుగా ముందుకెళ్ళటానికి మండలిని ఒప్పించటం కష్టమనుకొంటాను. ఈ విషయంలో నన్ను పూర్తిగా నిర్ధారించుకోనివ్వండి. ఇతర చెల్లింపులతో పాటు సాధారణ వడ్డీ పూచీకి చెందిన నిబంధన కూడా జోడించాలంటారు. ఈ విషయంలో ముందుకెళ్ళటానికి పూర్వమే మా మండలిలో దీనికి సంబంధించిన తీర్మానమొకటి ఆమోదించాల్సి ఉంటుంది" అని సర్ థామస్ అన్నాడు.
వారన్ తన తలను కిందకు దించాడు. "సర్ థామస్! అలాగే చేయండి. మీరా తీర్మానాన్ని మాకు అందజేస్తే మీరు కోరిన ఆర్థిక సాయం వివరాలతో మనం ముందుకెళ్దాం."
టాం బుల్లక్ కుర్చీలోంచి దిగ్గున లేచి నిటారుగా నిలుచున్నాడు. "క్రూరమైన ప్రమాణం!" నెమ్మదిగా అన్నా, దృఢంగా పలికాడు. "తరువాత బాంకులు తామేదో ఉదారంగా సాయం చేసినట్లు గొప్పగా వ్రాసుకొంటారు. ఈ క్రూరమైన బాంకులు పనిచేసేది వాటికవే సాయం చేసుకోవటానికి తప్ప మరెందుకూ కాదు."

"కౌన్సిలర్ బుల్లక్! దయచేసి. . ."అధ్యక్షుడి కంఠం ఆందోళనతో వణికింది. తరువాత వచ్చిన ముగ్గురు వారన్ వద్ద సెలవు తీసుకోదలిచారు.

వారన్ వారితో మర్యాదగా గుమ్మం వరకు అనుసరించాడు. "మీరన్నది నిజం కావచ్చు" అతను ట్రాం డ్రైవర్ తో అన్నాడు.

"క్షోభించే ప్రాంతాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది సోదరా! బాంకుల మీద కాదు."

వెనుదిరిగి ఒంటరిగా తన గదిలోకి వచ్చాడతను.

(సశేషం)

❖❖❖❖❖


Telugu Vani

# తెలుగువాణి

*Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650 Or Tunein App on Android / iPhone*

*Mrs Raja Tallapragada – Convener*

*Mr Chandrasekhar Raghavaraju -Coordinator*

*Mr Sai Gollapudi - Coordinator*

*For sponsorship and other details contact : Convener on 0422 953 668 or*

*Email: vani@sydneytelugu.org*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*


❖❖❖❖❖




## వాహిని పాఠకుల స్పందన

ఈ సారి వాహిని సింప్లీ సూపర్బ్.

నన్ను ఆకట్టు కున్న శీర్షికలు:

భగవద్గీత సారాంశము, రథసప్తమి విశేషాలు, బాపు కార్టూన్లతో కూడిన ఓ ఇల్లాలి పెళ్ళిపుస్తకము మొదలైనవి. పద్యాలకి ప్రాముఖ్యత ఇవ్వడం చాలా బాగుంది.

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**

WESTMEAD DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE


Dr. Murali Thiruvengadam
MBBS, FRACGP
Principal GP, Conjoint Lecturer
Western Sydney University
Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam
RRMC RAILWAY ROAD
MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
P: (02)88891383 | F: (02)86254326


Bulk
Billing
OPEN 7 DAYS
New Medical Centre at
Quakers Hill
Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm
G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763
88891383
Fax: 86254326
www.railwayroadmedical.com.au

## అపురూప రచయిత్రి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారికి తెలుగు వాహిని శ్రద్ధాంజలి




ఇరవై ఏళ్ళుగా సిడ్నీ తెలుగువారితో ఏర్పడిన తీపి బంధం. రచయిత్రిగా శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారిదొక ప్రత్యేకమైన శైలి, విలక్షణమైన బాణి, సునిశిత హాస్యం, సమాజంలో జరుగుతున్న అవకతవకలను తన కలంతో ఝుళిపిస్తూ సాగిన రచనలు దాదాపు వందకు పైగా కథలు, వ్యాసాలు స్వాతి, నవ్య, విపుల, ఈనాడు ఇలా అనేక దిన, వార పత్రికలలో, సిడ్నీ తెలుగు వాహిని, అమెరికా లోని సుజనరంజని పత్రికలో, అచ్చంగా తెలుగు అంతర్జాల మాసపత్రిక ఇంకా మరెన్నో పత్రికలలో ప్రచురితమైనాయి. ఆలిండియా రేడియోలో తన గళంలో చదివిన కథలు ప్రసారమైనాయు. తెలుగువన్ రేడియో 'ఆకాశమే హద్దు, ఆకాశవీధిలో ద్వారా వారి కథలు నాటికలుగా ప్రసారమైనాయి.

వారి కార్టూన్, కవితలు, కథలు బహుమతులను గెలుచుకున్నాయి.వారి కథల సంపుటి 'బియ్యంలో రాళ్ళు' పుస్తకరూపంలో వెలువడింది.

తెలుగువాహిని మాసపత్రికలో గత ఇరవై ఏళ్ళుగా శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారి కథలు ప్రచురితమవుతున్నాయి. వారి హఠాత్ నిష్క్రమణ సాహితీప్రియులకు తీరని వేదన. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరి, శాశ్వత గౌరీలోక ప్రాప్తి పొందాలని భగవంతుని ప్రార్థిస్తూ తెలుగువాహిని నీరాజనాలు అర్పిస్తోంది.

❖❖❖❖❖




SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
Visit our store for
Weekly specials
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

# మహిమ సీరియల్ ఎనిమిదవ భాగం

-శ్రీమతి డి. కామేశ్వరి, హైద్రాబాద్



సుస్మిత ఎలా నిగ్రహించుకుందో ఆమెకే తెలియదు. భర్త మాడిపోయిన మొహం వంక చీదరింపుగా చూపు విసిరింది.

"సరే, పెద్దవారు చెప్పారని వెడుతున్నా. రేపు మీ కొడుకుతో వచ్చి మాట్లాడండి. ఇంత జరిగాక ఊరుకునే ప్రసక్తిలేదు" బెదిరించి, వచ్చినంత వేగంగా వెళ్ళిపోయింది.

అక్కడంతా నిశ్శబ్దం. ఎవరు ఏం మాట్లాడాలో తెలియనట్టు మూగ బోయారు. ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ సుస్మిత ఒక్క ఉదుటున లేచి లోపలికి పరిగెత్తింది. అందరూ తేరుకుని ఆమె వెంట వెళ్ళేలోగానే, ఒకచేత్తో పదేళ్ల కొడుకుని, మరోచేత్తో ఇంట్లో ఉన్న పెట్రోల్ క్యాన్‌ని తీసుకొచ్చి అందరూ ఆమె ఏం చేస్తుందో అర్థం చేసుకునే లోగానే, తనమీద, కొడుకు మీద పెట్రోలు జల్లి, సినిమాల్లో మాదిరిగానే అగ్గిపెట్టె తీసుకుంది. ముందుగా విశాల్ తేరుకుని ముందు కురికి, వదినగారి చేతిలోని అగ్గిపెట్టె లాగేశాడు. ఆమె గింజాకుంటూ "విశాల్, వదులు నన్ను. ఇంత అవమానం జరిగాక, ఇంక నేను బతకను. నా మొగుడు నాకింత ద్రోహం చేశాక, ఏడాదిగా ఇంకొకరితో కులుకుతూ నన్నింత మోసం చేసి ఆమెతో బిడ్డని కంటానంటే, ఎంత ఘోర అవమానం ... నేను, నాతోపాటు నా కొడుకు చస్తాం. అప్పుడింక ఆయనగారిని దానితోనే కులకమనండి" హిస్టీరిక్‌గా అరుస్తూ గింజాకుంది. అవినాష్ ముందుకు వెళ్లి మనవడిని తన దగ్గరికి లాక్కుని, కోడలి చేయి పట్టుకుని "అమ్మా, నువ్వు ఆవేశపడకు. తొందరపడి నీ జీవితాన్ని నాశనం చేసుకోకు. పిల్లాడి మొహం చూడు. పిచ్చివెధవ ఎలా భయపడుతున్నాడో ... చూడు, తప్పు జరిగింది. దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి గాని, తొందరపడి అఘాయిత్యం చేసుకోవడం, అందరినీ బాధపెట్టే నిర్ణయాలు తీసు కోవడం చేయొద్దు. ముందు లోపలికి వెళ్ళి బట్టలు మార్చుకో. మనం శాంతంగా మాట్లాడదాం. జరిగిన తప్పుని సరిదిద్దుదాం. భార్యగా నీ స్థానం ఎవరూ కాదనలేరు. సమాజం, చట్టం అన్నీ నీవైపే ఉంటాయి. ఎంతమంది ఆడవాళ్ళు వచ్చినా, ఎవరూ

భార్యగా నీ స్థానాన్ని పొందలేరు. అది ఉత్త వ్యామోహం. వినోద్ చేసింది తప్పే, కాదనం. ఏదో వీక్ మూమెంట్లో మగవాడు తొందరపడతాడు. అది తాత్కాలికం. నీకు కలిగిన బాధ, జరిగిన అవమానం భరించలేనిదే. కానీ తెలివైన భార్య చెయ్యాల్సింది ఇది కాదు" అంటూ భార్యని "లోపలికి తీసుకెళ్లి బట్టలు మార్పించు. నాన్నా అబీ, లోపలికెళ్లి బట్టలు మార్చుకో" అంటూ వాళ్లని పంపించాడు. ప్రాణం లేనివాడిలా కుర్చీలో చేతులతో మొహం కప్పుకుని కూర్చున్న వినోద్ దగ్గరికి వెళ్లి ... భుజం మీద ఓదార్పుగా తట్టి, నిస్తేజంగా తలెత్తి చూసిన కొడుకుని "నే చూసుకుంటా, బాధపడకు. ధైర్యంగా ఉండు. చేసింది తప్పే ... కాని సరిదిద్దుకోవడంలో ఉండాలి తెలివి" అన్నాడు.

☼ ☼ ☼

ఆయన చాకచక్యంగా సరిదిద్దాల్సిన అవసరం రాకుండానే, తెలివైన భార్య చెయ్యాల్సింది చేసింది సుస్మిత. వెంటనే గదిలోకి వెళ్లి జరిగింది తండ్రికి చెప్పింది. ఆయన మౌనంగా అంతా విని, "సరే, నువ్వు బాధపడకు. పిచ్చిపనులు చేయకు. దాని సంగతి నేను చూసుకుంటాను" అన్నాడు చాలా శాంతంగా.

ప్రీతి యాక్షన్‌కి, రియాక్షన్ వెంటనే ఆరంభమయింది. ఉదయాన్నే ఏడు గంటలకి పోలీసులు ఇంట్లో చొరబడి, ఇల్లంతా వెతికి, మూల మూల నుంచి డ్రగ్స్ ప్యాకెట్లు పట్టుకు లాగారు. బీరువాలో, పుస్తకాల షెల్ఫుల్లో, వంటింట్లో, బాత్‌రూముల్లో, పరుపుకింద ... లక్షల విలువ చేసే ప్యాకెట్లు బయటపడ్డాయి. డ్రగ్స్ మాఫియాతో చేతులు కలిపి డ్రగ్స్ సరఫరా చేస్తోందన్న సమాచారం అంది, పోలీసులు సెర్చ్ వారంట్‌తో సహా వచ్చి ఇల్లంతా సోదా చేశారు. ఆమెను అరెస్ట్ చేసి, నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేసి కేసు ఫైల్ చేశారు. కేసు మేజిస్ట్రేట్‌కి వచ్చేలోగా సెల్‌లో పడేసి నిజం చెప్పమంటూ, పేర్లు చెప్పమంటూ చిత్రవధ చేశారు. ఇది ఎంత నేరమో తెలుసా, నిజం ఒప్పుకో అంటూ చితకబొడిచారు. ఆడ పోలీసులు కూడా ఎంత క్రూరంగా ప్రవర్తించగలరో రుచి చూపారు.

ఏ ప్రశ్నకీ జవాబు లేని ప్రీతి బిక్కచచ్చిపోయి, జరుగుతున్న పరిణామాలను ఎలా అడ్డుకోవాలో, ఎవరిని సాయమడగాలో కూడా తెలియనంత అయోమయ స్థితిలో పడిపోయింది. నాకేం తెలీదన్నమాట తప్ప ఏమీ చెప్పలేక ఏడుస్తూ, గాయాల బాధను తట్టుకోలేక విలపిస్తూ, సెల్‌లో తిండి, నిద్ర మాని ఏడవడం తప్ప ఏం చెయ్యలేని నిస్సహాయ స్థితిలో, మూడు రోజులు గడిపింది. వినోద్‌తో సహా ఏ ఒక్కరికి ఫోన్ చేసినా, ఎవ్వరూ బదులివ్వలేదు. తల్లికి చెప్పినా ఆవిడ నిస్సహాయు రాలు. అన్న ఈ సమయంలో ఆదుకోడానికి ముందుకు రాడని తెలుసు. ఇదంతా వినోద్ చేయిస్తున్నాడన్న కోపంతో, అవమానంతో దహించుకుపోతూ కుమిలిపోవడం తప్ప, ఏ దారీ తెన్నూ తోచని స్థితిలో దేవుడు పంపిన దూతలా నల్లకోటు వేసుకున్న లాయరు ఒకడు దర్శనం ఇచ్చాడు. ఈ కేసులోంచి బయటపడాలంటే ఒక్కటే మార్గం. ఈ కాగితాల మీద సంతకం పెట్టాలి. ఏమిటా కాగితాలు ? అని అడగకముందే స్టాంపు పేపరు తీసి అందించాడు. వినోద్‌పై ఇకపై ఏ సంబంధం ఉండరాదని, అతని దరిదాపులకి రానని, అతని మొహం చూడనని, ఆ కంపెనీతో ఏ సంబంధం పెట్టుకోనని, ఏ విధమైన క్లెయిమ్‌లు చేయనని, ఈ ఇల్లు వదిలి వెళ్లిపోతానని, ఒక్కమాట వినోద్ గురించి గాని, ఆ కుటుంబం గురించి గాని మాట్లాడనని, వెంటనే అబార్షన్ చేయించుకుంటానని అన్ని విధాల అంగీకరించి ఈ పత్రాల మీద సంతకాలు పెట్టాలి. అప్పుడే ఆమె విడుదల అయ్యేందుకు సహాయం అందుతుందని, లేకపోతే డ్రగ్స్ నేరం మీద జీవితాంతం జైల్లో మగ్గాల్సి ఉంటుందని లాయరు చెప్పాడు. దాంతో దిక్కుతోచని స్థితిలో తల ఆడించి, పెట్టమన్న చోట సంతకాలు పెట్టింది. చదువుకున్న ప్రీతికి డ్రగ్స్ నేరం ఎంత పెద్దదో తెలుసు. అందులోంచి బయటపడడానికి తన దగ్గర ఏ దారీ లేదని తెలుసు. మర్నాడు ఉదయం మేజిస్ట్రేట్ ముందుకు కేసు వెళ్లాక విడుదల ఏర్పాట్లు జరుగుతాయని చెప్పివెళ్ళాడు లాయరు. ఆ రాత్రి ప్రీతికి ఆసుపత్రి ఖర్చుకూడా అక్కరలేకుండా అబార్షన్ దానంతటదే జరిగింది. పోలీసులు పెట్టిన

హింస, మానసిక క్షోభను ... ఆ శరీరం తట్టుకోలేక, ఆమెకు భవిష్యత్తులో ఇంకో సమస్య ఎదురుకాకుండా దేవుడు దయతల్చినట్టు, అబార్షన్ ఆ జైలు గోడల మధ్య జరిగింది.

ఇదంతా వినోద్, అతని కుటుంబమే చేయించిందన్న ఆమె అపోహకి సమాధానం ఎవరూ చెప్పలేరు. పోలీసులనబడేవారు, తాము చిక్కుల్లో ఇరుక్కోకుండా నలుగురు గూండాలను పోలీసు వేషాలలో పంపి, ఆమె ఇంట్లో డ్రగ్ ప్యాకెట్లను వాళ్ళే పెట్టి, వాళ్ళే వెతికి పట్టుకొచ్చారని, అప్పుడు నిజం పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో పెట్టారన్న నిజాలు ప్రీతికి ఎప్పటికీ తెలిసే అవకాశం లేనంత పకడ్బందీగా అంతా జరిగిపోయింది.

ప్రీతి చావుతప్పి కన్నులొట్టయినట్టు జీవచ్ఛవంలా రెండు సూట్‌కేసులు పట్టుకుని పాత స్నేహితుల దగ్గరకి చేరింది.

"ఘోరం, అమానుషం. మరీ ఇంత అన్యాయమా ? ఇంతటి ప్రతీకారమా? సినిమాలు, కథలలో లాగా, నిజ జీవితాల్లో కూడా రీలా జరుగుతాయా" ? ప్రీతి కథంతా విన్న మహిమ ఫ్రూన్పడిపోయింది. నోట మాట రానట్టు చాలాసేపు అలాగే కూర్చుంది. తరువాత తేరుకుని "పాపం ... ప్రీతి జీవితంలో ఇంత విషాదమా"?

"అందుకే ఆ అవమానం, దుఃఖం, వేదన భరించలేక తాగుడు అలవాటు చేసుకుని, మొదట్లో రోజుల తరబడి గదిలోంచి బయటికి రాకుండా తాగుతూ అలా దొర్లేది. ఎవరన్నా భోజనం పెడితే తినేది, లేకపోతే అడిగేది కాదు. పిచ్చి అవతారంలా తయారయింది. మేమందరం భయపడిపోయాం. ఆ స్థితిలో బయటికి పొమ్మనలేక, ప్రీతి ధోరణి భరించలేక, ఇది తెలిస్తే మా ఉద్యోగాలకి ఏ ముప్పో అని భయపడుతూ బతికామనుకో. లోకానికి మొహం చూపలేక చీకటిగదిలో మగ్గేది. హు ... స్వయంకృతాపరాధం కొంత, తెలివితక్కువతనం కొంత, అనాలోచిత చర్యలతో, అన్నిటితో సర్వనాశనం అయింది".

"వినోద్ ఇంత అన్యాయం చేశాడా ? అవినాష్, విశాల్ గారిని చూస్తే పెద్ద మనుష్యుల్లా కనపడ్డారు" సందేహంగా అంది మహిమ.

"నో ! అందరం ముందు అదే అనుకున్నాం. భయపడిపోయాం. ఇద్దరమ్మాయిలు వినోద్‌తో సంబంధం పెట్టుకున్నవాళ్లు భయపడి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారు. కానీ, తరువాత తెలిసిందేమిటంటే దీని వెనుక కథ అంతా నడిపింది సుస్మిత తండ్రి కిషన్‌లాల్ అగర్వాల్ అని. మన బాస్ విశాల్, అవినాష్ గార్లు కూడా తమ కంపెనీ పరువు ప్రతిష్ఠ దిగజారిపోతాయని భయపడ్డారు. అంచేత వాళ్లే చెప్పమని చెప్పారో లేక అన్వర్ తనే చెప్పాడో కాని అన్వర్ ద్వారా విషయం ఆఫీసులో అందరికీ తెలిసింది. బహుశా తమ పేరు చెడగొట్టుకోడానికి ఇష్టపడక అన్వర్‌ని ఉపయోగించి ఉండొచ్చు. లేకపోతే అతనికంత ధైర్యం ఎక్కడిది. మొత్తానికి తండ్రి చేయించిన పనితో సుస్మిత శాంతించింది". సీమ అంది.

"నిజమే. విషయం తీసిపారేసేది కాదు. అది వారి ఇంటి పరువు, కంపెనీ పరువుకి సంబంధించినది. అలాగే చాలా అవమానకరం, ఇబ్బందయిన విషయం కూడా ! అయినా వినోద్ ఒక్కడిదే తప్పుకాదు. ఇందులో ప్రీతి తప్పు కూడా ఉంది కదా ..."

"ఎందుకు లేదు ? సగం తన తప్పే. వినోద్‌తో సంబంధం పెట్టుకునే ముందు పెళ్ళయినవాడు, పిల్లాడున్నాడని తెలుసుకదా. అన్నీ తెలిసి తన స్వలాభం కోసం, అతని ఆధారంగా పైకి ఎదగాలని, పేరు, డబ్బు సంపాదించుకోడానికి ఓ ఆలంబన కావాలని, అతని పంచన చేరింది. ఆ బంధం శాశ్వతం కావాలను కోవడం అత్యాశ. పెళ్ళిచేసుకోమని ఒత్తిడి చేసి, ప్రెగ్నెంట్ అయి అతన్ని బ్లాక్ మెయిల్ చేసి లొంగదీసుకోవాలన్న దురాశతో కక్షసాధింపు చేసి అతని మనసుకు దూరమైంది. వినోద్ నచ్చచెప్పినప్పుడైనా అంగీకరిస్తే ఆ బంధం కొన్నాళ్లయినా సాగేది. ఆ కృతజ్ఞతతో వినోద్ శాశ్వతంగా ఆమె బతుకుతెరువుకి లోటు లేకుండా ఏర్పాట్లు చేసేవాడేమో ? పోనీ, సుస్మిత

తండ్రి వచ్చి బెదిరించినప్పుడయినా భయపడి, ఇచ్చిన డబ్బు పుచ్చుకున్నా సరిపోయేది. ఇంటికెళ్లి వాళ్ల పరువు బజారున పడేసి, తను రోడ్డుమీద పడి, నానా గోల చేసింది. మొగుడి ఇలాంటి వ్యవహారాన్ని ఏ భార్య అయినా ఎందుకు సహిస్తుంది ? అందులోనూ డబ్బుతో వచ్చిన భార్య. ఒక్కగా నొక్క కూతురి భవిష్యత్తు ఆ తండ్రికి ముఖ్యం. అన్నివిధాల నష్టపోయింది ఆఖరికి ప్రీతేగదా ..." సీమ విరక్తిగా అంది.

"పాపం ... ఇలా ఎన్నాళ్ల గడుపుతుంది డబ్బు లేకుండా ..."

"ఏడాదిగా ఆమె తాగుడు, తిండికి ఆమె సంపాదించుకున్న కొన్ని లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ఇప్పుడు ఆమె దగ్గర చిల్లి గవ్వలేదు. చివరికి మాకు నెలకి ఇవ్వడానికి కూడా డబ్బు లేకపోయినా మేం భరించాం కొన్నాళ్లు. కానీ ఎవరైనా ఎన్నాళ్ళని పెట్టగలరు ? ఏమైనా ఎన్నాళ్ళని అలా పెట్టగలం ? అందుకే ముఖ్యంగా తనని తాగుడు మాన్పించి దారిలో పెట్టాలని అందరం కలిసి నిర్ణయించాం".

"ఏం చేశారు" ? కుతూహలంగా అడిగింది మహిమ.

"ఒకరోజు అందరం కూర్చుని గట్టిగా చివాట్లు పెట్టి, ఇలా పనీపాటా లేకుండా తాగి పడుకుంటే మాకేం అవసరం లేదు నీకు తిండిపెట్టడానికి" అని చాలా కఠినంగా హెచ్చరించాం. 'ఇంక ఏడుపు, విషాదపర్వం నుంచి లేచి పని మొదలుపెట్టు. లేకపోతే నీ దారి నువ్వు చూసుకో' అని చెప్పాం.

"నేనేం చేస్తాను, నాకెవరిస్తారు ఉద్యోగం ..." అంది దీనంగా.

'ముందా తాగుడు మాని, మామూలుగా తయారయి నాలుగు ఆఫీసులు తిరుగు ... ఏ పని దొరికితే అది చెయ్యి. ఎక్స్‌ట్రా వేషాలైనా వేసుకో. నీకు కావల్సింది డబ్బు. ప్రకటనల ఉద్యోగం కాకపోతే ఏదయినా కంపెనీలో చిన్న ఉద్యోగం అన్నా వెతుక్కో. ముందు మామూలుగా మునుపటిలా తయారవ్వు. నీకు అందం ఉంది. టాలెంట్ ఉంది. ఎవరో ఒకరు ముందుకు రావచ్చు. డబ్బుకి బేరాలాడకుండా ఎంతిస్తే అంత తీసుకో. నెలరోజులు చూస్తాం, లేకపోతే నీ పెట్టె బయటపారేస్తాం' అని బెదిరించాం.

'నాకెవరిస్తారు ఉద్యోగం ? ఇంత జరిగాక నాకు యాడ్ వరల్డ్‌లో ఛాన్సులెలా వస్తాయి' ? దిగులుగా అంది ప్రీతి. 'ఇంట్లో కూర్చుంటే అవకాశాలు వెతుక్కుంటూ రావు. నువ్వే అవకాశాలను వెతుక్కుంటూ వెళ్ళాలి' అని ప్రోత్సహించాం. బెదిరించాం. మొత్తానికి ఇంట్లోంచి పొమ్మంటామన్న భయంతో ఉదయమే లేచేది. వాక్, యోగా చేయడం మొదలెట్టింది. మొహం కాస్త తేటపడింది. నాలుగైదు తెలిసిన కంపెనీలు తిరిగివచ్చింది. ఏదైనా అవకాశముంటే పిలుస్తాం అన్నారుట. కాస్త దారిలో పడింది. వినోద్ మీద కక్షతో రగిలిపోతోంది. మనసులోంచి ముందు ఆ భావన తీస్తే తొందరగా మనిషి తేరుకుంటుంది అని, విన్న సంగతిని ఆమెకు చెప్పాం. వినోద్ పాత్ర ఏమీలేదని విన్న ప్రీతి ... "నిజంగానా ... నిజమేనా ..." అని తిరిగి నిజమే అయి ఉండచ్చు. నాకు తెలిసిన వినోద్ అంత నీచంగా ప్రవర్తించలేడు. ఇంత క్రూరంగా నా మీద ప్రతీకారం తీర్చుకోడు ..." అంది మనసు కాస్త తేటపడినట్లు.

తర్వాత నెల, రెండు నెలలకి ఒకటి రెండు చిన్నచిన్న ప్రకటనల కోసం, రైవల్ కంపెనీవాళ్లు ప్రీతిని పిలిచారు. వాళ్లకి జైన్ కంపెనీతో ఎప్పుడూ పోటీయే. ప్రీతి చేసిన ప్రకటనల పాటెన్సీ వాళ్లకు తెలుసు. ప్రీతిని తమవైపు తిప్పుకోవాలన్న అప్పటి ప్రయత్నాలు సాగలేదు. ఇప్పుడు తనంతట తాను వచ్చింది. కాకపోతే ఇప్పుడు డిమాండ్ చేసే స్థితిలో లేదు. చవకలో కొట్టేయచ్చు. వాళ్ల ఆలోచనలవి. ఏదో ఒకటి ప్రీతి కాస్త దారిలో పడింది. చేతిలో డబ్బు ఉన్నరోజు, చిన్న రమ్ బాటిల్ కొనుక్కుని వచ్చేది. ఉన్న అలవాటుని ఒకేసారి మానడం కష్టమవుతుందని మేం కూడా చూసీ చూడనట్టు ఊరుకునేవాళ్ళం. ఇదీ ప్రీతి కథ. మన ఆడపిల్లలు ఎంత జాగ్రత్తగా ఉండాలో ఇప్పుడు పాఠాలు చెపుతుంది అందరికీ" సీమ ముగించి, తలగడలు సర్దుకుని, గుడ్‌నైట్ చెప్పేసి పడుకుంది.

కానీ మహిమకి చాలాసేపటి వరకు నిద్రపట్టలేదు.

✳ ✳ ✳

**(సశేషం)**

❖❖❖❖❖

# కైవల్యప్రాప్తి

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



తనువు పాంచభౌతికమే.................

కాని..............

ఆమె................

పుణ్యనదుల కన్న పవిత్రమైనది .........

గగనం కన్న ఉన్నతమైన వ్యక్తిత్వం కలది..........

ధరిత్రి కన్న మిన్నయగు క్షమాగుణం కలది.......

అనలం కన్న అధికంగా జ్వలించే ఆత్మాభిమానం కలది...........

మలయానిలం కన్న చల్లగా అతిథి అభ్యాగతులను ఆదరించే నైజం కలది.......

మరి నేను........?

అనర్ఘరత్నాన్ని చేజార్చుకున్న అభాగ్యుడిని.........


వైకుంఠపాళి ఆడుతున్నాము......

సంచితాల పన్నగాలు మింగుతూంటే అట్టడుక్కి పడిపోయాను

కర్మపరిపాకం చెందిన తాను మాత్రం చకచకా నిచ్చెనలెక్కుతూ

కన్ను మూసి తెరిచేలోగా పరమపదాన్ని చేరుకుంది.

పెయ్యేటి శ్రీదేవి గారికి నివాళి.



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times - Standard or Daylight Savings Time (AEST/AEDT) as applicable in Australia.

## మార్చి 2021

శార్వరి మాఘ బ విదియ<br>నుండి ఫాల్గుణ బ తదియ

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>R - 16:30 to 18:30 | సెలవు దినాలు<br>8 – కార్మిక దినం<br>13 - మహా శివ రాత్రి<br>27 - శని త్రయోదశి<br>29 - హోళీ | **7**<br>బ నవమి 22:14<br>జ్యేష్ఠ 3:11<br>వర్జ్యం లేదు | **14** ఫాల్గుణం<br>శు పాడ్యమి 22:30<br>పూర్వాభాద్ర 5:52<br>వర్జ్యం 16:17 వ 18:1 | **21**<br>శు సప్తమి 12:31<br>మృగశిర పూర్తి<br>వర్జ్యం 4:28 వ 6:15 | **28**<br>శు చతుర్దశి 8:52<br>పుబ్బ 1:23<br>ఉత్తర 23:5<br>వర్జ్యం 7:54 వ 9:20 |
| **సోమ**<br>R - 7:30 to 9:30 | **1** మాఘం<br>బ విదియ 14:3<br>ఉత్తర 13:6<br>వర్జ్యం 20:46 వ 22:13 | **8**<br>బ దశమి 21:16<br>మూల 2:32<br>వర్జ్యం 0:59 వ 2:32<br>వర్జ్యం 12: 2 వ 13:37 | **15**<br>శు విదియ పూర్తి<br>ఉత్తరాభాద్ర 7:55<br>వర్జ్యం 21:6 వ 22:51 | **22**<br>శు అష్టమి 14:21<br>మృగశిర 0:58<br>వర్జ్యం 10:4 వ 11:48 | **29** ●<br>శు పూర్ణిమ 5:45<br>హస్త 20:30<br>వర్జ్యం 6:35 వ 8:0 |
| **మంగళ**<br>R - 15:00 to 16:30 | **2**<br>బ తదియ 11:11<br>హస్త 10:59<br>వర్జ్యం 18:20 వ 19:48 | **9**<br>బ ఏకాదశి 20:31<br>పూర్వాషాఢ 2:18<br>వర్జ్యం 10:18 వ 11:53 | **16**<br>శు విదియ 0:19<br>రేవతి10:17<br>వర్జ్యం లేదు | **23**<br>శు నవమి 15:33<br>ఆరుద్ర 2:59<br>వర్జ్యం 15:37 వ 17:18 | **30**<br>బ పాడ్యమి 2:19<br>బ విదియ 22:55<br>చిత్ర 17:54<br>వర్జ్యం 3:38 వ 5: 4<br>వర్జ్యం 22:53 వ 0:19 |
| **బుధ**<br>R - 12:00 to 13:30 | **3**<br>బ చవితి 8:23<br>చిత్ర 9:1<br>వర్జ్యం 14:10 వ 15:38 | **10**<br>బ ద్వాదశి 20:10<br>ఉత్తరాషాఢ 2:16<br>వర్జ్యం 6:19 వ 7:57 | **17**<br>శు తదియ 2:26<br>అశ్విని 13:1<br>వర్జ్యం 8:34 వ 10:21<br>వర్జ్యం 23:52 వ 1:41 | **24**<br>శు దశమి 15:49<br>పునర్వసు 4:15<br>వర్జ్యం 12:25 వ 14:3 | **31**<br>బ తదియ 19:30<br>స్వాతి 15:16<br>వర్జ్యం 20:18 వ 21:45 |
| **లక్ష్మి**<br>R - 13:30 to 15:00 | **4**<br>బ పంచమి 5:44<br>స్వాతి 7:5<br>వర్జ్యం 12:18 వ 13:47 | **11**<br>బ త్రయోదశి 20:8<br>శ్రవణం 2:35<br>వర్జ్యం 6:43 వ 8:22 | **18**<br>శు చవితి 4:50<br>భరణి 16:8<br>వర్జ్యం లేదు | **25**<br>శు ఏకాదశి 15:9<br>పుష్యమి 4:46<br>వ 17:20 వర్జ్యం 18:54 | సిడ్నీ<br>సూర్య ఉ అ<br>1 6:42 19:31<br>8 6:48 19:22<br>15 6:54 19:13<br>22 6:59 19:03<br>29 7:04 18:54 |
| **శుక్ర**<br>R - 10:30 to 12:00 | **5**<br>బ షష్ఠి 3:25<br>విశాఖ 5:25<br>వర్జ్యం 9:13 వ 10:44 | **12**<br>బ చతుర్దశి 20:28<br>ధనిష్ఠ 3:21<br>వర్జ్యం 10:52 వ 12:32 | **19**<br>శు పంచమి 7:32<br>కృత్తిక 19:15<br>వర్జ్యం 5:42 వ 7:30 | **26**<br>శు ద్వాదశి 13:43<br>ఆశ్లేష 4:19<br>వర్జ్యం 15:43 వ 17:15 | మెల్బోర్న్<br>సూర్య ఉ అ<br>1 7:04 20:00<br>8 7:11 19:49<br>15 7:18 19:39<br>22 7:24 19:28<br>29 7:31 19:18 |
| **శని**<br>R - 09:00 to 10:30 | **6**<br>బ సప్తమి 1:18<br>బ అష్టమి 23:37<br>అనురాధ 4:11<br>వర్జ్యం 9:33 వ 11:5 | **13** ●<br>బ అమావాస్య 21:19<br>శతభిషం 4:24<br>వర్జ్యం 11:11 వ 12:53 | **20**<br>షష్ఠి 10:13<br>రోహిణి 22:13<br>వర్జ్యం 13:14 వ 15:2 | **27**<br>శు త్రయోదశి 11:37<br>మఖ 3:7<br>వర్జ్యం 10:33 వ 12:2 | |

namassivabhyam navayavvanabhyaam parasparaslista vapurdharabhyam ||
nagendra kanya vrushakethanabhyam namonamassanka parvateebhyam ||

## పాట నేర్చుకుందామా/పాడుకుందామా

**నటనం ఆడెనే**

**చిత్రం : శుభోదయం (1980)**

**సంగీతం: కె.వి. మహదేవన్**

**గీతరచయిత : త్యాగయ్య**

**నేపథ్య గానం : బాలు, సుశీల**

పల్లవి :

తా..తకజం తకజం తరికిటతక

తత్తకజం తకజం తరికిటతక

తాతకజం తరికిటతక తత్తకజం తరికిటతక

తాతకజం తత్తకజం తజం తజం తరికిట తక

తాతత్తకజం తజం తజం తరికిటతక

తాతకజం తకజం తకజం తరికిటతక

తత్తరిత్తధిమితద్దిమ తక్కిట

తక్కిట తఝుణు తరిగిడ తరిగిడ తోం

తత్తరిత్తధిమితద్దిమి తక్కిట తక్కిట

తఝుణు తరిగిడ తరిగిడతోం

తకతరిత్తధిమి తరిగిడ తరిగిడతోం

తరిగిడ తరిగిడతోం తరిగిడ తరిగిడ

తరిగిటతక తరిగిటతక - తత్తరికిట

తత్తరి తఝుణు తళాంగుతోంకిట తరిగిటతోం

తత్తరి తఝుణు తళాంగుతోం కిట తరిగిట తోం

నటనం ఆడెనే...

నటనం ఆడెనే... భవ తిమిరహంశుడా పరమ శివుడు

నటకావతంశుడై తక ధిమి తక యని

నటనం ఆడెనే... భవ తిమిరహంశుడా పరమ శివుడు

నటకావతంశుడై తక ధిమి తక యని

నటనం ఆడెనే...

చరణం 1 :

ఎనిమిది దిక్కులు ఒక్కటైనటుల.. ఎండ వెన్నెలై వెల్లువైనటుల

నిటాలాక్షుడే తుషారాద్రి విడి విశాలాక్షితో తాళ లయగతుల

నటనం ఆడెనే...

ఎనిమిది దిక్కులు ఒక్కటైనటుల.. ఎండ వెన్నెలై వెల్లువైనటుల

ఎనిమిది దిక్కులు ఒక్కటైనటుల.. ఎండ వెన్నెలై వెల్లువైనటుల

నిటాలాక్షుడే తుషారాద్రి విడి విశాలాక్షితో తాళ లయగతుల

నటనం ఆడెనే...

చరణం 2 :

శివగంగ శివమెత్తి పొంగగా... నెలవంక సిగపూవు నవ్వగా

హరిహరాత్మకం అగుచూ అఖిల ప్రపంచమ్ము

గరుడనాదానంద కావ్యమై వరలగా

నటనం ఆడెనే.. ఆడెనే... ఆడెనే

శివగంగ శివమెత్తి పొంగగా... నెలవంక సిగపూవు నవ్వగా

శివగంగ శివమెత్తి పొంగగా... నెలవంక సిగపూవు నవ్వగా

హరిహరాత్మకం అగుచూ అఖిల ప్రపంచమ్ము

హరిహరాత్మకం అగుచూ అఖిల ప్రపంచమ్ము

గరుడనాదానంద కావ్యమై వరలగా

నటనం ఆడెనే.. ఆడెనే... ఆడెనే

చరణం 3 :

వసుధ వసంతాలాలపించగా.. సురలు సుధను ధరలో కురిపించగా

వసుధ వసంతాలాలపించగా.. సురలు సుధను ధరలో కురిపించగా

రతీ మన్మధులు కుమార సంభవ.. శుభోదయానికి నాంది పలుకగా

రతీ మన్మధులు కుమార సంభవ.. శుభోదయానికి నాంది పలుకగా

నటనం ఆడెనే.. భవ తిమిర హంశుడా పరమశివుడు

నటకావతంశుడై తక ధిమి తక యని

నటనం ఆడెనే....

భవ తిమిర హంశుడీ పరమశివుడు


నటకావతంశుడై తక ధిమి తకయని

నటనం ఆడెనే...

https://www.youtube.com/watch?v=DbGgizGgImc

❖❖❖❖❖


INDAUS Celebrating 15 years of excellence
We Provide Services Related To:
General Skilled Migration Visas
Family Visas
Employer Based - Skilled Visas
Long Term Business Visas
Visitor Visas
Student Services and Visas
MRT - Migration Review Tribunal
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
You enroll for professional year through us and we do 485 Visa for FREE
Good Scholarships & discounts for professional year program
Want to Know More Call Sree on 0416 799 306
What we do for Students
Student Visa Extensions
University & Course Change
Temporary Visas ( Post Study Work)
Sydney (Branch Office)
Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135
Melbourne (HQ)
Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008
Hyderabad, India
Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA
Phone: +91 72070 44933
www.indausimmigration.com
Call 1300 699 306
info@indausimmigration.com


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW



# బాలవాహిని

డా॥ మీగడ రామలింగస్వామి — క్రీడావిద్యులు

## 52. కోనేరు హంపి

ఎత్తుకు పై ఎత్తువేసి
ఎదుటి వాళ్ళ చిత్తుచేసి
దేశ విదేశాల తిరిగి
విజయ రాజ్యాలు గెల్చి
చదరంగపు సామ్రాజ్ఞి హంపీ!
అభివందన చందనం!



★ జననం :- 1987 మార్చి 31, గుడివాడ.

★ చదరంగంలో ఎదురులేని హంపి.

★ ఆసియా ఖండంలో అతిచిన్న వయసులో చదరంగంలో మహోన్నత స్థానం పొందారు.

★ అంతర్జాతీయ మాస్టర్ & గ్రాండ్ మాస్టర్ హోదా పొందారు.

★ 2001 లో ప్రపంచ జూనియర్ బాలికల ఛాంపియన్.

★ 2003 లో అర్జున అవార్డ్.

★ 2007 లో పద్మశ్రీ.

★ 2008 లో రాజాలక్ష్మీ పురస్కారం.

★ 2600 పాయింట్స్ దాటి మహిళా చదరంగంలో ప్రపంచంలో రెండో స్థానం అయినా భారతదేశపు తొలి చెస్ క్రీడాకారిణి.

సూక్తి :- దేశ ఘనతను పెంచిన దీప్తి పెరుగు! (57)

❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145


❖❖❖❖❖



Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au


❖❖❖❖❖


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au